
website : www.yagnopaveetham.co.in   e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఒరుగంటి మల్లిక్   విడిప్రతి : రూ. 20/-

సెప్టెంబర్ 2021   జీవితచందా : రూ. 2500/-   వార్షికచందా : రూ. 250/-

18 సంవత్సరాలు...







Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com
Cell : 9966250595
9440458966
అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం
శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర,
త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.
నెలవారి పౌర్ణమి వచ్చే తిథులు :
20-09-2021 సోమవారం
20-10-2021 బుధవారం
19-11-2021 శుక్రవారం
19-12-2021 ఆదివారం
17-01-2022 సోమవారం
16-02-2022 బుధవారం
18-03-2022 శుక్రవారం
మా సత్రములో రూములు కావలసినవారు Non A/c. రూ. 500/-,
A/c. రూ. 1,000/-, 3 బెడ్స్ గల రూమ్ 1,200/-.
కావలసిన వారు ముందుగా, సెల్, వాట్సాప్, SMS ద్వారా
తెలియపరచిన బుకింగ్ చేయబడును. సెల్ : 99662 50595
Bank of Baroda : A/c. No. 41750100010473 IFS Code : BARB0MARKAP
SBI Markapur Online SB A/c. No. 32192389779 /
IFS Code SBIN0012918
SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003726
Google Pay (Taz App) లేక Phone Pay ద్వారా 99662 50595 కు పంపవచ్చు

# ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక

## యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 250/-**

**3సం॥లకు రు. 700/-**

**5సం॥లకు రు. 1200/-**

**జీవితచందా రు. 2,500/-** (14 సం॥)

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.

చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316,ప్రకాశంజిల్లాకు పంపండి.

S.B.I.Online A/C No:
నెం:30186257961 For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No:
నెం:36673070001720,
I.F.S.Code: Sy.NB.00013667,
googlePay/ Phonepay/Paytm ద్వారా 9966250595కి పంపవచ్చు.

## ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1. దేశభక్తి
2. హిందుత్వం
3. ఆస్తికత్వం
4. సదాచారాల సంరక్షణ
5. వేదాల పరిరక్షణ
6. శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శప్రాయుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


## యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.200

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును.

పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా PAGE MAKER (6.5), ANU (7)లో వాట్సాప్‌లో 9966250595కు 20వతేదీలోగాపంపాలి. googlePay/ Phone pay/ Paytm ద్వారా 9966250595కి పంపవచ్చు.

-సంపాదకులు



ప్రారంభం: అక్టోబర్-2004



# యజ్ఞోపవీతం



5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా

సెల్: 9966250595,:9440458966.




**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువః। ఓం తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥


Website : www.yagnopaveetham.com email : yagnopaveetham@gmail.com



సంపుటి : 18 సెప్టెంబర్-2021 సంచిక : 6


## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | :5 |
| సెప్టెంబరు నెల పండుగలు,సెలవులు | :6 |
| తాజా సమాచారం | :7 |
| వినాయకుని గురించి చమత్కార శ్లోకాలు | :8 |
| పిళ్ళారాయుని వృత్తాంతం | :9 |
| అప్పుడే మొదలైన బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్‌పై విమర్శలు | :10 |
| సాయిబాబా పేరుతో భక్తులను దోచుకున్న చీటర్ | :11,12 |
| దేశంలోనే అరుదైన అర్చకురాలు ఈవిడ | :13 |
| చిన్నదేవాలయ నిర్వాహణ బాధ్యత ఇక అర్చకులదే! | :14 |
| ఓ సాధారణ పూజారి అసాధారణ ఘనత! | :15 |
| తెలంగాణలో ఘనంగా జరిగిన విద్వత్సమ్మేళనం | :16 |
| ఉదయం సన్యాసాశ్రమం,సాయంత్రం పరమపదం | :17 |
| చిన్న దేవాలయాలకు చింత లేదు | :18 |
| వార్తలు | :19 |
| ధర్మ సందేహాలకు సమాధానాలు-బ్రహ్మశ్రీ అన్నదానంచిదంబరశాస్త్రి | :20 |
| సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి పమిడిఘంటం బ్రాహ్మణ తేజమే! | :21 |
| ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ దేవాలయాల్లోని విశిష్టతలు | :22 |
| వికాశమంత్రాలు,ఫోటో వార్తలు | :23 |
| గోమూత్రం- ఆరోగ్యానికి అమృతం | :24 |
| ధారావాహికం :-మానవధర్మచంద్రిక | :25 |
| శ్రాద్ధమహిమ- మూర్తి వెంకటరామశర్మ | :26,27 |
| ధారావాహికం-ప్రశ్నల రూపంలో భగవద్గీత | :28 |
| సెప్టెంబర్ నెల రాశిఫలాలు | :29,30 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | :31నుండి 38వరకు |




**యజ్ఞోపవీతం పత్రిక పాఠకులకు,చందాదారులకు,ప్రకటనకర్తలకు వినాయక చవితి శుభాకాంక్షలతో...**

## ఇవీ కామెంట్స్

## తన పదవీకాలం ఎంతో సంతృప్తిని,ఆనందాన్నిచ్చింది.



ఇది ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పదవీకాలం ముగిశాక మల్లాది విష్ణు చెప్పిన మాట.ఆ వ్యాఖ్యలపై 'యజ్ఞోపవీతం"పత్రిక పాఠకుల నుండి కామెంట కోరగా పాఠకులు పంపిన కామెంట్లు ప్రచురిస్తున్నాం.ఒకే కామెంటు పలువురు వ్యక్తపరచగా,కొందరు విడిగా వారు అభిప్రాయం తెలిపారు.ఆకామెంట్లు తెలుపుతున్నాం-

**కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీస్వీకారం చేసినప్పటి నుండి ఆయనకు నెలనెలా గౌరవవేతనం,అలవెన్సు అందుకోవడంలో ఆయనకు తృప్తినిచ్చిందా?** అంటూ పలువురు,పలు ప్రాంతాల నుండి ఆవేశంతో కూడిన కామెంట్లు చేశారు. -విశాఖ,విజయవాడ,విజయనగరం, కర్నూలు, కడప శ్రీకాకుళం,చిత్తూరు జిల్లాలనుండి పలువురు ఆక్రోశంగా వెల్లడించారు. **ఒక్క బ్రాహ్మడినైనా ఆయన వ్యక్తిగతంగానో,కార్పొరేషన్ తరుపున ఆదుకున్నారా?** అనే కామెంట్లు వచ్చాయి. **మాకూ కార్పొరేషన్‌కు చైర్మన్ పదవి ఇచ్చారనే తప్ప ఆయన చేసిందేమీ లేదు,కార్పొరేషన్ ఛైర్మన్ హోదాలో ఆయన గొల్లపూడితోని కార్పొరేషన్ కార్యాలయానికి ఎన్నిసార్లు వెళ్ళారో చెప్పమనండి?** ఇలా కామెంట్లు వచ్చాయి

. -సంపాదకులు

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924

శ్రీదోర్బాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.

శ్రీచీమలమర్తి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోప్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.

శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.

శ్రీఅన్నవరం సత్యనారాయణరావు,నెల్లూరు,సెల్:9000744463

శ్రీ వెంకట శాస్త్రి,షోలాపూర్,సెల్: 9420782374.

శ్రీసందేల్ చంద్రశేఖర్,కర్నూలు,సెల్:9393605937.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడు తుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.250/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోప వీతం పత్రిక చందాలు బుక్ చేయ వచ్చును.**

# యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే!

## ఆగష్టునెలలో యజ్ఞోపవీతం పత్రిక చందాలు చేర్పించిన ఆత్మీయులు

అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం,త్రిపురాంతకం - 2వార్షిక చందాలు

మా ఆత్మీయులు మండవేముల వెంకగాద్రిశర్మ,వరంగల్ - 1వార్షికచందాలు

హైదరాబాద్‌కు చెందిన కె.విజయమోహనశర్మ,-12చందాలు చేర్పించారు.

వీరికి మా ధన్యవాదాలు!

## యజ్ఞోపవీతం పత్రికలో వివాహ ప్రకటనల కోసం...

9966250595కు గోగుల్ పే లేదా ఫోన్‌పే ద్వారా పంపి, వాట్సాప్‌లో మీ అబ్బాయి/ అమ్మాయి వివరాలు 9966250595కు పంపవచ్చు!

-సంపాదకులు

## యజ్ఞోపవీతం పత్రిక్కి చందాలు పంపేందుకు సులువైన మార్గాలు -

S.B.I.Online A/C No:

నెం:30186257961For NETT BANKING

I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No:

నెం:36673070001720,

I.F.S.Code: Sy.NB.00013667,

పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపవచ్చు లేదా

పోస్టల్ బ్యాంకు అకౌంట్ నెం.001610014047,ఓరుగంటి అశ్వద్ధ మల్లికార్జున్ పేరుపై పంపవచ్చు. గోగుల్ పే లేదా ఫోన్‌పే ద్వారా నైనా 9966250595 కు కూడా చెల్లించవచ్చు! డి.డి.లు/చెక్కులు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు. ఈవిధానాలలో ఏదైనా వినియోగించుకుంటే మీరు 944045 8966 కు ఎందుకొరకు పంపుతున్నారో తెలిపి,మీచిరునామా పంపండి!

-సంపాదకులు

**గమనిక:- యజ్ఞోపవీతం పత్రికపై మీ అభిప్రాయాలు ఒక కార్డుపై వ్రాస్తే ప్రచురిస్తాము.**





## సంపాదకీయం

# ఆశలు ఆవిరైపోతున్నాయి.
# ఆంధ్రలో కార్పొరేషన్ పరితీరు ఇది!

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నూతన ఛైర్మన్ ప్రమాణ స్వీకారం జరిగింది. కార్పొరేషన్ నిర్వహణలోని అన్ని పథకాలను పునరుద్ధరించడమే గాక,కొత్త పథకాలు కూడా ప్రారంభించనున్నట్లు చైర్మన్ ప్రకటించగా, జరిగింది మరొకటి. ఒక రేహన్ కార్డుకి ఒకరికే పెన్షన్ ఇస్తామని ఆగష్టునెలలో ఇలా ఇంటికి రెండు పెన్షన్లు అందుకుంటున్న వారికి నోటీసులిచ్చి, నిలుపుదల చేసింది. కశ్యప పథకం ద్వారా 60సంవత్సరాలు నిండిన భార్యాభర్తలు పెన్షన్లు అందుకుంటున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన కొత్తలో ఇలానే చేయగా మల్లాది విష్ణు కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి అ కశ్యపలో ఇరువురికీ పెన్షన్ అందేలా చేయగలిగారు. ఇపుడు ఛైర్మన్ సీతంరాజు సుధాకర్‌ను ప్రభుత్వమే నియమించింది. ఆయన ప్రమాణ స్వీకారం నాటికి కార్పొరేషన్ ద్వారా ఇంట్లో పెన్షన్లు అందుకుంటున్న ఇరువురిలో ఒకరికే ఇస్తామని ఆగష్టు-21నుండి పెన్షన్ ఇంటికి(రేషన్ కార్డుకి) ఒకరికి ఇవ్వడంతో సర్వత్రా చైర్మన్‌పైనే కాదు ప్రభుత్వంపై కూడా విమర్శలు వస్తున్నాయి. చంద్రబాబు హయాంలో ఇంట్లో ఇద్దరికి(రేషన్ కార్డుకి) ఇవ్వగా ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేకపోవడమేమిటి? అని ప్రశ్నిస్తున్నారు.

ఛైర్మన్ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘాలతో పరిచయం లేని వ్యక్తి అయ్యాడు. అంతేకాదు వై.యస్.ఆర్. పార్టీలో పనిచేస్తున్న బ్రాహ్మణ సామాజికవర్గాల వారితో సన్నిహిత సంబంధాలు లేకపోవడంతో ఆయన తీవ్ర విమర్శలను ఎదుర్కోవలసి వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాలని ప్రవేశపెట్టారు. దీనివల్ల బ్రాహ్మణ కార్పొరేషన్ మనుగడకే దెబ్బతీసింది. గతంలో కార్పొరేషన్‌లో ఉన్న పథకాలు నవరత్నాల్లోని రిలేటెడ్ పథకాలు మాత్రమే ఉన్నాయి. మిగతా పథకాలు ఏవీ గత రెండేళ్ళగా అటకెక్కాయి. బ్రాహ్మణ సంఘాలవారు,వై.యస్.ఆర్.పార్టీ బ్రాహ్మణ సామాజికవర్గం వారు కార్పొరేషన్ చైర్మన్‌ను, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది.కార్పొరేషన్ ప్రస్తుతం చైర్మన్,జి.యం,యం.డి ల గౌరవ వేతనాలకు, అలవెన్సులకే తప్ప సామాన్య (బీద) బ్రాహ్మణులకు ఉపయోగపడడంలేదు. బ్రాహ్మణ సామాజిక వర్గాంలో ఒక రాజకీయ నిరుద్యోగికి రెండేళ్ళపాటు హెూదా,గౌరవవేతనమే,తప్ప ఆయన కార్పొరేషన్ ద్వారా ఏ సహాయం చేయలేకపోతున్నారు. కార్పొరేషన్ ప్రవేశపెట్టిన కశ్యప పెన్షన్ ప్రారంభం నుండి ఇంటికి ఇద్దరు(ఒక రేషన్ కార్డుకి ఇద్దరికి) అందుకుంటున్నవారు ఇపుడు రద్దుచేయడం తగదని,పునరుద్ధరించాలని కోరుతున్నారు. ఇప్పటి ఛైర్మన్ తిరిగి పునరుద్దరిస్తామన్న హామీ ఎంతవరకు నెరవేరుతో తెలియడం లేదు. అర్చకత్వం,పురోహితం వృత్తులు చేసిన వృద్ధులు భార్యతోపాటు తనకొచ్చే పెన్షతోనే జీవనాన్ని గడుపుతున్నారు. ఆ వృద్ధ దంపతులకు ఇపుడు ఆసరా పోయింది.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు ఈ.మైల్‌కు yagnopaveetham@gmail.com పంపగలరు



# సెప్టెంబర్ నెలల శుభ ముహుర్తాలు,సెలవులు,పండుగలు,

పంచాంగకర్త: బ్రహ్మశ్రీ కుప్పా

## సెప్టెంబర్ (భాద్రపద మాసం)

**8వతేది-బుధవారం**-శుక్ల విదియ-ఉత్తర-అన్నప్రాసన,ఊయల తుల-ఉ॥ 10.20-వృశ్చిక-ఉద॥ 11.16-వ్యాపారం,వాహన ప్రాప్తికి,రిజిస్ట్రేషన్‌కు ధనిషకష్ఠ-మధ్యా॥ 2.26

**9వతేది-గురువారం**-తదియ-హస్తా-అన్నప్రాసన,ఊయల,వ్యాపారం,రిజిస్ట్రేషన్, అద్దె ఇల్లు మారుట,సాధారణ పనులకు -వృశ్చిక-రాజయోగం-ఉ॥ 11.12

**10వతేది-శుక్రవారం**-చవితి-చిత్తా-అన్నప్రాశస,ఉయ్యాల,గణపతి పూజ లకు తులా లఘ్నం-రాజయోగం ఉ॥ 10.12-వృశ్చిక-ఉద॥ 11.08సాధా రణ పనులకు ధనుషీ,చోర మ॥ 2.18,

**11వతేది-శనివారం**-స్వాతి- అన్నప్రాసన,ఊయల,వాహన ప్రారంభం,తుల ఉద॥ 10.08,వృశ్చిక-వసు.ఉ॥ 11.04,సాధారణ పనులకు,ధనుషు.ర. మ॥ 2.14.

**12వతేది-ఆదివారం**-షష్ఠి-అనూరాధ-పెళ్ళిచూపులు,వ్యాపారం,ధనుషీ,చోర-మ॥ 2.10,

**13వతేది-సోమవారం**-సప్తమి-అనూరాధ-అన్న ప్రాసన,ఊయల,బారసాల, రిజిస్ట్రేషన్, అద్దె ఇల్లు మారుటకు,తుల రహితం-ఉ॥ 10.00,వృశ్చికం రహితం-ఉ॥ 10.56,

**15వతేది-బుధవారం**-నవమి-పూర్వాషాడ-పెళ్ళిచూపులు,వ్యాపారం,తుల రాజ. ఉ॥ 9.52,వృశ్చికం రహితం ఉ॥ 10.48-ధనుషి-మ॥ 1.58-

**16వతేది-గురువారం**-దశమి-ఉత్తరాషాడ-అన్నప్రాశన,ఊయల,వ్యాపారం అద్దె ఇల్లుమారుట, వాహనం ప్రారంభం,తుల.ర. ఉ॥ 9.48-వృశ్చికం.ర. ఉ॥ 10.44.

**17వతేది-శుక్రవారం**-ఏకాదశి-శ్రవణ-వ్యాపారం,పెళ్ళిచూపులు,రిజిస్ట్రేషన్,ధనుషి-రాజ-మ॥ 1.50,

**18వతేది-శనివారం**-ద్వాదశి-ధనిష్ఠ-అన్నప్రాసన,ఊయల,వ్యాపారం,అద్దెఇల్లు మారుట,వృశ్చికం చోర-ఉ॥ 10.36-వాహన ప్రాప్తి.ధనుషి రహితం-మ॥ 1.46.

**19వతేది-ఆదివారం**-చతుర్ధశి-శతభిషం-వ్యాపారం,వాహనప్రాప్తి, పెళ్ళి చూపులు,ధనుషి ర. మ॥ 1.42.

**20వతేది-సోమవారం**-పౌర్ణమి-పూర్వాభద్ర-వాహన ప్రారంభ:-ఆపరేషన్ తుల రాజ.ఉద॥ 9.32-కృత్తికం రహితం ఉ॥ 10.28-ధనుషి చోర మ॥ 1.38-

21వతేది-మంగళవారం బహుళ పాద్యమి-ఉత్తరాభాద్ర-ఆపరేషన్లు,ధనుషి రహితం మ॥ 1.34.

**22వతేది-బుధవారం**-రేవతి-అన్నప్రాసన,ఊయల,బారసాల,అద్దె ఇల్లు మారుట, తుల రజ. ఉ॥ 9.24,వృశ్చికం రహితం.ఉ॥10.20,సాధారణ పనులకు ధనుషి చోర.మ॥ 1.30,

**23వతేది-గురువారం**-తదియ-అశ్వని,రేవతి-అన్న ప్రాస,ఊయల,ఈద్దె ఇల్లుమారుట,తుల రహితం. ఉ॥ 9.20 సాధారణ పనులకు ధనుషి.ర.మ,1.26.

## సెప్టెంబరు-21



4వతేది శని త్రయోదశి.
5వతేది మాసశివరాత్రి
10వతేది వినాయక చతుర్థి.
11వతేది ఋషి పంచమి.
17వతేది విశ్వకర్మ జయంతి.
18వతేది శని త్రయోదశి.
19వతేది అనంత పద్మనాభవ్రతం
21వతేది మహాలయ పక్షం ప్రారంభం
24వతేది సంకట చతుర్థి

## అక్టోబరు-21

4వతేది మాసశివరాత్రి
6వతేది బతుకమ్మ పండుగ.
7వతేదిదేవీ శరన్నవరాత్రు ప్రారంభం
12వతేది సరస్వతీ పూజ
13వతేది దుర్గాష్టమి,ఒతుకమ్మ పండుగ
15వతేది విజయవశమి,శమీపూజ
23వతేది అట్లతద్ది
24వతేది సంకట హర చతుర్థి.

## నవంబరు-21

2వతేది ధన్వంతరి జయంతి
ధన త్రయోదశి.
3వతేది నరక చతుర్దశి.
4వతేది దీపావళి,లక్ష్మీపూజ.
8వతేది నాగుల చవితి.
12వతేది కార్తవీర్య జయంతి.
14వతేది యాజ్ఞవల్క జయంతి.
18వతేది జ్వాలాతోరణం.
19వతేది కార్తీక పూర్ణిమ.
కేదారనోములు.
22వతేదీ సంకరహర చతుర్థి.

# ఆం.ప్ర.కార్పోరేషన్ ఛైర్మన్ ప్రమాణ స్వీకారం నాటికే కశ్యపలో అపశృతి



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రమాణ స్వీకారానికి ముందే జీతిరాజు సుధాకర్ బ్రాహ్మణ కార్పొరేషన్ పటిష్టపరుస్తానని, కార్పొరేషన్ పథకాలన్నీ కొనసగుతాయని పత్రికలలో,టి.వి.ఇంటర్వూలలో సుధాకర్ వెల్లడించిన దానికి కార్పొరేషన్ (ప్రభుత్వం)లో జరిగేదానికి పొంతన లేకుండా పోయింది. కశ్యప వృద్ధాప్యపు పెంక్షన్ ఇంటిలో ఇద్దరికి (భార్యా,భర్త లేదా ఆఇంట్లో ఉన్న వృద్ధులు ఎవరున్నా) పెంక్షన్ అందుతుం దేది. కాగా **ఆగష్టు 21 నుండి ఒకే ఇంట్లో ఉన్న ఒక్కరికే కశ్యప జగనన్న పెంక్షన్ అందుతుందని, రాష్ట్రంలోని ప్రతిజిల్లాలోని ప్రతి సచివాలయం నుండి ఆయా వాలెంటీర్లు తాకీదు అందజేసి, పెన్షన్‌లను నిలుపుదల చేశారు.** కార్పొరేషన్ పథకాలు కొనసాగించడంలో ఉన్నవాటిని రద్దుచేయడమేనా? అని వృద్ధులు వాపోతున్నారు. దీనిపై బాధ్యతగా సమాధానం చెప్పే వారే కరువయ్యారు.ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్‌గా విశాఖపట్టణానికి చెందిన సీతంరాజు సుధాకర్‌ను ప్రభుత్వం నియ మించగా, ఆగష్టు 21వతేదీన విశాఖపట్టణంలోని ఓ హోటల్‌లో కార్పొరేషన్ జనరల్ మేనేజర్లు నాగసాయి,డాక్టరు ఏ.కుమారస్వామిల సమక్షంలో నిరాడంబ రంగా ప్రమాణస్వీకారం చేశారు.అయితే, తొలుత ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య సతీష్‌వర్గంకు చెందిన వారు ఆగష్టు 18వతేదిన విశాఖనగరంలోని గురజాడ కళాక్షేత్రంలో ఛైర్మన్ ప్రమాణ స్వీకారం జరుగు తుందని,భారీస్థాయిలో బ్రాహ్మణసంఘాలవారు హాజరుకావాలని ప్రచారం,పత్రికా ప్రకటనలు చేశారు. అనంతరం ఆగష్టు 16వతేదీన ఇదే సంఘానికి చెందిన అధ్యక్ష,కార్యదర్శులు దుర్గాప్రసాద్,సతీష్‌లు ఛైర్మన్ ప్రమాణ స్వీకారం ఆగష్టు 18వతేదీ నుండి వాయిదా పడిందని,ఎవరూ విశాఖ రావద్దని ప్రకటనలతోపాటు యూట్యూబ్ సందేశాలు పంపారు. కాగా ఆగష్టు 21వతేదీన ప్రమాణ స్వీకారం జరిగింది.ఈ ప్రమాణ స్వీకారానికి రాష్ట్రస్థాయి బ్రాహ్మణసంఘ నాయకులు ఎవరూ హాజరుకాలేదు.మొదట ప్రకటించిన ఛైర్మన్ ప్రమాణ స్వీకారం రాష్ట్రంలోని సతీష్ వర్గ సంఘం ఛైర్మన్ ప్రమాణస్వీకార సభను వారు నిర్వహించాలని ప్రయత్నించగా, శ్రీకాంత్‌వర్గ రాష్ట్రస్థాయి నాయకులు ఛైర్మన్ సుధాకర్ దృష్టికి తీసుకపోగా, ఆ సభను వాయిదా వేసి, ఏసంఘానికి తెలుపకుండానే ఆగష్టు 21వతేదీన ప్రమాణస్వీకారం ఓ ప్రైవేట్ హోటల్‌లో నిరాడంబరంగా జరపాల్సివచ్చిందని,హాజరైన కొద్దిమంది బ్రాహ్మణులు ఈ విషయంపై గుసగుసలుగా చెప్పుకోవడం వినిపించింది. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన విజయవాడలోని గొల్లపూడిలోగల కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో జరగాల్సిన ఛైర్మన్ ప్రమాణ స్వీకారం ఇలా విశాఖలో అదీ ఓ ప్రైవేట్ హోటల్‌లో జరగడం ఏమిటని పలువురు బ్రాహ్మణ సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. ఇంతేకాదు.... **ఛైర్మన్ ప్రసంగంలో....** రాష్ట్రంలోని రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘాలను అన్నీ రద్దుచేసి జే.ఏ.సి.ఏర్పాటుచేసి ఒకే ఒక సంఘంగా ఉండాలన్న సుధాకర్ అభిప్రాయం కూడా రాష్ట్రంలో ఉన్న వివిధ రాష్ట్రస్థాయి సంఘాల నేతలు మండిపడుతున్నాయి.అన్ని సంఘాలను **ఒక త్రాటిపై నిలిపేలా చేస్తా..చేస్తా..అంటూ పలికిన రాష్ట్రశాసన సభాస్పీకర్ కోనరఘుపతి, తాజా మాజీ ఛైర్మన్ మల్లాది విష్ణుల వల్లే కాలేదు ఈయన వల్ల అవుతుందా? వాళ్ళ వల్ల కాక, ఏ సంఘువారు మీటింగ్ పెడితే అక్కడకు హాజరై,వారిని పొగుడుతూ.. వారిచేసే ఘన సన్మానాలు,మెమొంటోలు అందుకుని,కాలం గడుపుకున్నారు.** ఏ బ్రాహ్మణ సంఘాలకు పరిచయం లేని, పోనీ వై.యస్.ఆర్ పార్టీ రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి నేతలకే పరిచయం కానీ వ్యక్తికి (సుధాకర్) ఛైర్మన్ ఇవ్వడమేమిటని పలువురు బ్రాహ్మణ సంఘాలనేతలు పలు వాట్సాప్‌గ్రూపుల్లో విమర్శించడం జరిగింది.



సంతకం చేసిన దస్త్రం చూపిస్తున్న దృశ్యం






**కార్పొరేషన్ కార్యాలయ భవనం ముఖం చూడని ఛైర్మన్-** సుధాకర్‌ను ఛైర్మన్‌గా ప్రభుత్వ ప్రకటించి, జీ.వో ఆలశ్యంగా విడుదలైనా,ప్రకటించిన నాటినుండి ఆ హోదాతో బ్రాహ్మణ సంఘాలు వారి ప్రాతినిధ్యం పెంచుకునేందుకు ఏర్పాటు చేసిన సభలు,సమావేశాలకు సుధాకర్ హాజరయ్యారు.జి.వో.విడుదలైన తర్వాతైనా విజయవాడ గొల్లపడిలో ఉన్న కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్ళలేకపోయారని, ఇహ ఆయన విశాఖపట్టణం నుండి ఆయన ఛైర్మన్ హోదా కార్యకలాపాలు సాగిస్తారేమో నని తెలుగుదేశంపార్టీకి అనుబంధమైన ఓ రాష్ట్రస్థాయి సంఘ నాయకులు బాహాటంగానే విమర్శిస్తున్నారు.రాష్ట్రంలో పలు కార్పొరేషన్ ఛైర్మన్‌లు ప్రకటించినా,ఓ కార్యాలయంగానీ,కుర్చీ,టేబుల్ లేని వారే ఎంతో సంబరంగా,ఆర్భాటంగా ప్రమాణ స్వీకాలు చేయగా, శాశ్వతభవనం ఉన్న ఛైర్మన్ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేయకపోవటమేమిటని ఇతర కార్పొరేషన్‌ల ఛైర్మన్లు సైతం వాపోయారు.

# వినాయకుని గురించి చమత్కార శ్లోకాలు

శ్రీమునిగోటి చంద్రశేఖరశర్మ, బెంగళూరు. సెల్: 9900580120



*శ్లో॥ అగజానన పద్మార్కం । గజానన మహర్నిశం ॥*
*అనేక దంతం భక్తానాం । ఏకదంతముపాస్మహే॥*

పై గణేశుని ప్రార్థనలో వైరుధ్యమైన పద ప్రయోగంతోవిస్మయం కల్గిస్తున్నది.

**1.మొదటి పాదములో "అగజానన......గజాననం"-**
**2.రెండవ పాదములో "అనేక దంతం....ఏకదంతం...**
) **ఏమిటీ వైరుధ్య పద ప్రయోగం?**

**3."'అగజ+ఆనన=ఆగజానన....**ఆగము అనగా గమనం లేనిదియైన పర్వతము- (ఇక్కడ హిమాలయ పర్వతం)
పద్మ+**అర్క= ఆ పర్వతరాజు కుమార్తె పార్వతీదేవి యొక్క వదనమునకుఅర్కుని(సూర్యుని) వంటి వాదును.**
**గజ+ఆననం= గజాననం =ఏనుగు ముఖం కల్గిన వాడును.**

**4.అనేక దం తం = అనేకములైన... దం(వరములను) తం (ఇచ్చువాడును) భక్తానం=భక్తులకు.....**
**ఏకదంతం= ఒక దంతం కలవానిని.... అహర్నిశం ఎల్లప్పుడును ...**
**ఉపాస్మహే = ఉపాసించి (పూజించు) చున్నాను.** (ఇక్కడ అర్ధనాశీర్వర తత్త్వంకూడా గోచరించుచున్నది.
మగ ఏనుగుకు దంతములు వుండును... ఆడ ఏనుగుకు దంతములుండవు. కనుక దంత వక్త్రుని ముఖములోదంతములేని **కుడివైపు స్త్రీ స్వరూపం**: దంతనమున్న ఎడమవైపు పురుష స్వరూపంగాతలంచి, తన తండ్రిలాగానే అర్ధనారీశ్వర తత్త్వాన్ని గజముఖుదు కూడా ప్రదర్శిస్తూ ఉన్నట్లుగా ప్రస్ఫుటమవుతున్నది.

***భావం:***- శ్రీపార్వతీదేవి ముఖపద్మమునకు సూర్యునిలాంటి వాదును.,గజముఖుదును,ఎల్లవేళలా భక్తులకు మ్రొక్కిన వెంటనే (క్షిప్రగణపతి) పలు వరాలు నిచ్చువాడును, ఒక దంతం మాత్రమే కలవాడునుఅగు గణుశుని ధ్యానించుచున్నాను.(వైరుధ్య పద ప్రయోగంతోనే ప్రసన్నవదనుని ప్రసన్నం చేసికోవడం జరుగుతుండేది)

**విశేషములు-** (సూర్యుని) చూస్తే తామరలు వికసిస్తాయి. అట్లే కన్నబిడ్డను చూడగానే ఆనందంతో వికసిస్తుందని ఎంత బాగా చెప్పారో చూడండి!).

**ఏకదంతుడు- 1.**వ్యాసప్రోక్తమైన మహాభారత రచనపై దంతవక్త్రుడు తన కుడి దంతమును విరిచి ఘంటముగా ఉపయోగించడంతో ఏకదంతుడైనాడు.

**2.**రాక్షస సంహారానికై తన దంతమును విరిచి అస్త్రముగా ప్రయోగించుటచే ఏకదంతుడైనాడని మరొక కథనం.

## రాష్ట్రపతికి రక్తంతో పూజారుల లేఖ




**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్ ఆలయ పూజారులు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు రక్తంతో లేఖ రాశారు. కేదార్‌నాథ్ దేవస్థానం బోర్డును రద్దు చేయాలని కోరుతూ ఆ ఆలయంలోని పూజారులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామికి రక్తంతో లేఖలు రాశారు. దేవస్థానం బోర్డును రద్దు చేయాలని కోరుతూ కేదార్‌నాథ్ దేవాలయంలోని ధమ్‌సాకేత్ బగాడీ, నితిన్ బగ్వాడీ పూజారులు.. లేఖలు రాసి తమ నిరసన తెలిపారు. గతంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీకి పలువురు పురోహితులు ఇలాగే రక్తంతో లేఖలు రాశారు.

కేదార్‌నాథ్ దేవస్థానం బోర్డును రద్దు చేయాలని దాదాపు రెండు నెలలుగా అర్చకులు ఆందోళన చేస్తున్నారు. బోర్డును ఏర్పాటు చేసినప్పటి నుంచి తమ హక్కులకు భంగం కలుగుతోందన్నారు. బోర్డును రద్దు చేసేంతవరకూ ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. దేవస్థానం బోర్డును రద్దు చేయాలని నినాదాలు చేస్తున్నారు. గత మంగళవారం నుంచి ఉపవాసంతోనే నినాదాలు చేస్తున్నారు. ఈ లేఖలో పురాణ కాలం నుండి కేదార్‌నాథ్‌లో యాత్రికుల అర్చకుల హక్కులకు సంబంధించిన అనేక హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు.

**బ్రాహ్మణ జాతి కష్టనష్టాలను తెలుసుకొని, వాటి పరిష్కారానికే కృషిచేసే పత్రిక !**

# పిళ్ళారాయుని వృత్తాంతము (గణేశుని మరో స్వరూపము)

శ్రీమునిగోటి చంద్రశేఖరశర్మ, బెంగళూరు. సెల్: 9900580120

కల్ప భేదాల వలన గణపతి పుట్టుక వగైరాల కథనాలు మారుతుంటాయని బ్రహ్మదేవుడు స్వయంగా నిరదదునితో చెప్పారట! ఈ వశ్వేత వరాహకల్పంలో శివుని వల్ల తలతెగి గణపతి గజముఖుడయ్యాడని శివపురాణంలోని కుమారఖండంలో చెప్పబడినది. ఈ సందర్భంగానే గణపతి పిళ్ళారాయుని స్వయూపగా రూపొందడం జరిగినదని పెద్దలు చెబుతారు.

గజాసురుని ఉదరం నుండి బయటపడిన మహాశివుడు ఆనందముగా కైలాసమునకు బయలు దేరెను. కైలాసమున పార్వతీ దేవి దేవతల వలన భర్త రాకను విని ఆనందించి అభ్యంగ స్నాన మాచరించుటకు వెళ్ళుతూ, నలుగు పిండితోఒక బొమ్మను చేసి, ప్రాణం పోసి సింహ ద్వారమున కాపుంచెను. కొంతసేపటికి శివుడటచటకు విచ్చేసి, లోనికి పోబోగా, కావలియున్న బాలికుడు అడ్డగించెను. దానితో తనను తన ఇంటిలోనికి రానివ్వని, ఆ బాలకునిపై ఆగ్రహించి, అతని తలను తన త్రిశూలముతో ఖండిం చెను. ఆ సంగతి తెలిసిన పార్వతీదేవి విచారిస్తూ, దు:ఖంతో భర్తను సమీపించి, ఆ బాలకుని తానే సృజించినట్లు(అమ్మకొడుకు) చెప్పి, మరల బ్రతికించమని బ్రతి మాలెను. దానితో శాంతించిన రుద్రుడు జరిగిన పొరబాటునకు చింతించి, తెగిపడిన శిరస్సునుఆ మొండెం నకు అతికించి బ్రతికించ దలచెను.

అయితే ఎంత వెదికిననుఆ శిరస్సు అగుపించలేదు. చివరకు తాను గజాసురునికిచ్చిన వరము మేరకు అతని శిరస్సును ఈ మొండమునకు అతికించి, ఆ పిల్లాడిని మరల బ్రతికించెను. అప్పటి నుంచి అతడు గజముఖుడయ్యెను. మరి ఖండింపబడిన శిరస్సు ఎక్కడుంది? ఏమైంది?

అది అతివేగంగతో వెళ్ళి ఆ ప్రాంతంలోనే వుండిన ఒక గోవు యొక్క పృష్ఠ బాగం ద్వారా గోగర్భంలోకి చొచ్చుకుపోయి అక్కడేవుండిపోయినదన్న విషయాన్ని కొంత ఆలస్యముతో గుర్తించిన ఆది దంపతులు తమ బిడ్డను కడుపులో నిలుపుకొన్న ఆ ఆవును అనుగ్రహించదలచి, ఏమార్గం గుండా తమ కుమారుడు ఆ ఆవు గర్భంలోనికి ప్రవేశించినాడు? ఆ మార్గం గుండా బయటకు వచ్చు గోమయము (పేడ)నకు పవిత్రత కల్పించి, పూజార్హత కల్గునట్లు ఆశీర్వదించారట.

అప్పటి నుంచి ఆ పేడను ముద్ద (గొబ్బెమ్మ)లా తయారు చేసి, దానిపై గణేశపూజలో వుపయోగపడడం జరుగుతుంది. గరికపోచలను గ్రుచ్చి గణేశుని ప్రతిరూపంగా **"పిళ్ళారాయు'**డను పేరుతో పూజలు గావించడం ఆనవాయితీగా మారినది. **ఈ పిళ్ళారాయుని ఆరాధన తమిళనాడులో అధికంగా జరుగుతుంది.**

## సంకటనాశన గణేశస్తోత్రమ్



ప్రణమ్య శిరసా దేవం, గౌరీపుత్రం వినాయకమ్ ।
భక్తావాసం స్మరేన్నిత్యం, ఆయు:కామార్థసిద్ధయే ॥ 1

ప్రథమం వక్రతుండ చ, ఏకదంతం ద్వితీయకమ్ ।
తృతీయం కృష్ణపింగాక్షం, గజవక్త్రం చతుర్థకమ్ ॥ 2

లంబోదరం పంచమం చ, షష్ఠం వికటమేవ చ ।
సప్తమం విఘ్నరాజం చ, ధూమ్రవర్ణం తథాష్టమమ్ ॥ 3

నవమం ఫాలచంద్రం చ, దశమం తు వినాయకమ్ ।
ఏకాదశం గణపతిం, ద్వాదశం తు గజాననమ్ ॥ 4

ద్వాదశైతాని నామాని, త్రిసంధ్యం య: పఠేన్నర: ।
న చ విఘ్నభయం తస్య, సర్వసిద్ధికరం ప్రభో ! 5

విద్యార్థీ లభతే విద్యాం, ధనార్థీ లభతే ధనమ్ ।
పుత్రార్థీ లభతే పుత్రాన్, మోక్షార్థీ లభతే గతిమ్ ॥ 6

జపతే గణపతిస్తోత్రం, షడికభర్మాసై: ఫలం లభేత్ ।
సంవత్సరేణ సిద్ధిం చ, లభతే నాత్ర సంశయ: ॥ 7

అష్టభ్యో బ్రాహ్మణేభ్యశ్చ, లిఖిత్వా య: సమర్పయేత్ ।
తస్య విద్యా భవేత్ సర్వా, గణేశస్య ప్రసాదత: ॥ 8

ఇతి శ్రీనారద పురాణే సంకటనాశన గణేశస్తోత్రం సంపూర్ణమ్

# సాయిబాబా పేరుతో భక్తులను దోచుకున్నా చీటర్!



బ్రాహ్మణుడు అంటే సమాజంతో గౌరవం.ఆధ్యాత్మిక చితనాపరుడైన బ్రాహ్మణునికి ఎనలేని గౌరవం సమాజం ఇస్తుంది. ఈ గౌరవం,ఆదరణను సొమ్ముచేసుకున్న చీటర్ వీడు. షిరిడీ సాయిబాబా భక్తుదనని,ప్రవచకుడ్నని,బాబాతో తాను ప్రతిక్షణం మాటాడతానని,సాయి బాబా తనకు ఇచ్చిన శక్తులు అపారంగా ఉన్నాయని మాయమాటలు చెప్పుకొని మహిళలను వంచించి,ధణ,మానాలను దోచుకున్న లోఫర్ వీడు. చరిత్రలో షిరిడీ సాయిబాబా పేరుతో అంబడిపూడి శ్రీసాయి విశ్వచైతన్య.*వీడి జన్మస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా నందిగామా.చదివింది డిగ్రీ,యం.పి.సి అనంతరం పి.జి.డి.జి.డేటా ఆఫరేటర్‌గా చేస్తూ, పెద్దమొత్తాలను ఒక్కొక్కరివద్ద అప్పుగా తీసుకొని సుమారు కోటిరూపాయలను ఎగ్గొట్టాడు. దీంతో బాధితులు **2002**లో హైదరాబాద్ నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టగా, ఇతగాడ్ని అరెస్టు చేసి,కటకటాల్లోఉంచారు.*

*వీడి అసలు పేరు అంబడిపూడి సాయి విశ్వచైతన్య.వీడికి బెయిలు కూడా ఇచ్చేవారు లేక **20**రోజులు జైల్లోనే ఉండిపోయాడు. అనంతరం బాబా మందిరాలకు వెళుతూ బాబా పారాయణం చెబుతూ, బాబా ప్రవచకునిగా అవతారమెత్తగా, వివిధ టీ.వి.ఛానళ్ళవారు ఇతడి ప్రవచనాలను ప్రసారం చేశారు. అనతికాలంలోనే స్వంతంగా "విశ్వచైతన్య"యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించాడు. దీంతో ఆయన ఫాలోయర్స్ ఎక్కువయ్యారు. దీంతో వీడికి దుర్బుద్ధి పుట్టింది. పెళ్ళిచేసుకుని ఇద్దరు పిల్లలున్న వీడు భార్యకు విడాకులిచ్చి, **20**సంవత్సరాలున్న అమ్మాయిని లోబర్చుకుని చిత్తూరుజిల్లా మదనపల్లె సమీపంలో బాబా భక్తుడైన రెడ్డెప్ప అనేవ్యక్తి కి చెందిన సుమారు **4**ఎకరాల స్థలం విశ్వచైతన్య పొందారు. అక్కడ ఆశ్రమం నిర్మించడానికి అక్కడ బాబా భక్తులవద్దే విరాళాలు సేకరించి ఆశ్రమం నిర్మించి, అక్కడే కొత్తకాపురం పెట్టాడు. అక్కడ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ రీసెర్చి కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రయత్నించి విరాళాలు సేకరించారు. అక్కడ నిర్మించకుండానే దుకాణం అక్కడ ఎత్తేశాడు.*

*అనంతరం మళ్ళీ హైదరాబాద్‌కి విచ్చేసి, బాబాభక్తుల ఇంటింటికి వెళ్ళి పూజలు,వ్రతాలు చేస్తూ, ఫేస్‌బుక్ ద్వారా లైవ్‌లో కార్యక్రమాలు చేశారు.ఫాలోయర్స్ పెరగగానే మళ్ళీ తెలంగాణలో ఓ ఆశ్రమం ఏర్పాటు చేయాలని నల్గొండజిల్లా ఏ.పి.పల్లి మండలంలోని అజమాపురంలో **10**ఎకరాల స్థలం కొనుగోలు చేసి,బాబా భక్తులవద్ద భారీ ఎత్తున విరాళాలతో అధునాతన వసతులో భవననిర్మాణం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని బాబా భక్తులను ప్రవచకునిగా ఆకర్షింపబడిన ఈయన్ను చాలామంది భక్తులు నమ్మారు. ఇదే ఆసరాగా ఆయన కుటుంబసమస్యలు తీర్చగలనని,భార్యాభర్తల అన్యోన్యత జరిగేలా చూడగలనని,సంతాన లేమి వారికి సంతానభాగ్యం,మానసిక స్థితి సరిలేనివారికి మంచి స్థితిని కల్పించగలనని,త్వరితగతిన లక్షలు,కోట్లు ఆర్జించేలా చేయగలనని నమ్మించడంతో వివిధ కోర్కెలతో ఆయన దరి చేరినవారందరినీ ఆయన యజ్ఞాలు, హెూమాలు,పూజల పేరుతో లక్షలాది రూపాయలు దండుకోవడమేగాక,బాగా డబ్బున్న మహిళలను ఏరికోరి వారి కోర్కెలను తీర్చగలనని చెప్పి ఆయన శారీరకంగా వారిని లోబర్చుకున్నారు.*

*విశ్వచైతన్యకు లక్షలాది రూపాలయలు ఇవ్వడమేగాక,తనను తాను సర్వస్వం సమర్పించుకున్న ఓ మహిళ కోర్కెలు నెరవేరకపోవడంతో ఆమె నేరుగా తెలంగాణలోని నల్గొండ పోలీసు స్టేషన్‌లో ఆగష్టు నెలలో ఫిర్యాదు చేసింది. దీంతో స్పంధించి ఆశ్రమంపై ఆకస్మిక తనిఖీ చేయగా విశ్వచైతన్య బండారం బయటపడడమేగాక, పోలీసులను ఆశ్చర్య పరిచే విషయాలు బట్టబయలయ్యాయి. ఈయన మొదటి భార్య పేరు నాగవల్లి,సుమారు **10**ఏళ్ళక్రితం ఆమెకు విడాకులు ఇచ్చి,**20**సంవత్సరాల వయసు ఉన్న సుజిత అనే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఆశ్రమంలో **26**లక్షల రూపాయల నగదు,అరకేజి బంగారం,కేజి వెండి ఆభరణాలు,రెండవ భార్యపేరుతో కోటిన్నర ఫిక్సిడ్ డిపాజిట్స్,విశ్వచైతన్య పేరుతో మరో రూ.**4**కోట్ల **50**లక్షల ఫిక్సిడ్ డిపాజిట్స్ మరియు **17**ఎకరాలకు సంబంధించిన విలువైన భూముల డాక్యుమెంట్లు, **7**ల్యాప్ ట్యాప్‌లు, **8**సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తనకు సుమారు **40**దేశాల్లో భక్తులున్నట్లు పోలీసు ఇంటరాగేషన్‌లో విశ్వచైతన్య తెలిపారట. విశ్వచైతన్య సెల్‌ఫోన్‌లో వివిధప్రాంతాలకు చెందిన **11**మంది మహిళల నగ్నఫోటోలతో వాట్సాప్ చాటింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. హైదరాబాద్ మోదీమార్కెట్‌లో రూ.**10**,రూ.**20**లకు లభించే రాళ్ళను,యంత్రాలను,మూలికలను తెప్పించుకొని వాటిని వేలరూపాయలకు అమ్ముకొని లక్షలాది రూపాయలు ఆర్జించినట్లు*

**మిగతా ప్రక్కపేజీలో . . .**




11వ పేజీ తరువాత.....

*పోలీసులు తెలిపారు. ఆశ్రమంలో ఉన్న ఈ మూలికలను,యంత్రాలను,తాయెత్తులను కూడా పోలీసులు స్వాధీనపర్చుకున్నారు.*

## పత్రిక చందాలపేరుతో మరోమోసం:

*ప్రకాశంజిల్లా మార్కాపురంలో షిర్డిసాయిబాబా మందిరంలో అనేక సార్లు ప్రవచకునిగా హాజరై, సాయిబాబా పేరుతో ఓ మాసపత్రికను రిజిష్టర్ చేయించి,వార్షిక, జీవిత చందాలు మందిరానికి వచ్చే భక్తులద్వారా వసూలు చేసి, ఆ సొమ్మునూ ఆయన స్వాహాచేసి,నిర్వహణ బాధ్యతను మందిరానికి చెందిన ఓ భక్తునిపై వేసి,ఆయనకు అయిన ఖర్చులు కూడా ఇవ్వకపోవడంతో, ఓ ఆరునెలలు కూడా పత్రిక వెలువడకుండానే మూసివేయవలసిన దుస్థితిని కలుగ జేశారు. ఈవ్యక్తికి మందిరంవారుగానీ,విశ్వచైతన్య గానీ కనీసం పైసాకూడా చెల్లించలేదని తెలిసింది.*

*ఏదిఏమైనా విశ్వచైతన్య బురిడీబాబాగా ఎదగడానికి కొందరు ఆయన్ను ప్రోత్సహించడం జరిగిందనే చెప్పాలి. పలుసార్లు రాష్ట్రంలోని పలు మందిరాలకు విశ్వచైతన్య విచ్చేసి ప్రవచనాలను ప్రభోదించి,బాబా భక్తులను ఆకర్షించడంతోఈయన బాబా భక్తులను తన మాయమాటలతో వివిధ అక్రమ పనులు చేయడానికి దోహదపడింది. ఆయన ప్రవచనం పూర్తి కాగాను మహిళలను ఆయన బసచేసే రూముకు రమ్మనమని వారితో కాళ్లకు నమస్కరింపజేసుకొని ఉభయ కుశలోపరి మాట్లాడడం జరిగేది.ఇలా చాలా ప్రాంతాల్లో ఆయన ప్రవచనాల అనంతరం జరిగే కార్యక్రమమిది.బాబా ప్రవచకుని పేరుతో ఇలాంటి వెదవపనులు చేస్తున్న నకిలీ బాబాలను వెంటబడి మనం తరమాల్సి ఉంది. భవిష్యత్తు లో షిరిడీ సాయిబాబా భక్తులు ఇలాంటివారిని నమ్మవలదని కోరుతున్నాం.*



## ఆం.ప్ర.కార్పొరేషన్ చైర్మన్‌కు ఆత్మీయ అభినందన సభలో కోనకు,విష్ణుకు ఆహ్వానం లేక విమర్శలపాలు!

**తూ**ర్పుగోదావరిజిల్లా బ్రాహ్మణ సంఘం వారు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీరించిన సీతంరాజు సుధాకర్ ఆత్మీయ అభినందన సభను సెప్టెంబర్ 5వ తేదీన రాజమండ్రిలోని కుమారి టాకీస్ దగ్గర,శ్రీత్యాగరాజ నారాయణదాస సేవా సమితి ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ సభ గురించి ప్రచురించిన ఆహ్వాన పత్రికలో బ్రాహ్మణ ముఖ్యమైన అతిధుల పేర్లు కనిపించలేదు. ఆహ్వానితుల్లో ఎక్కువ మంది బ్రాహ్మణేతరులే ఎక్కువ మంది ఉన్నారు. ముఖ్యంగా బ్రాహ్మణ ప్రముఖులు, మరియు బ్రాహ్మణ శాసనసభ్యులు కోన రఘుపతి,మల్లాది విష్ణు పేర్లు లేవని పలువురు పలు వాట్సాప్‌లో విమర్శలు గుప్పిస్తున్నారు.అంతేకాదు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య పేరుతో శ్రీకాంత్,సతీష్ గానీ,వారి వర్గాలకు గానీ, రాష్ట్రసాయి ఇతర బ్రాహ్మణ సంఘ నాయకుల పేర్లు ఆహ్వాన పత్రికలో లేవు. రాజమండ్రి నగర ప్రాతినిధ్యంతోనే సభను ఏర్పాటు చేసినట్లుగానే కనిపించింది.సుధాకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నుండి కూడా ఆయన వివిధ విషయాల్లో  వివిధ విమర్శలను ఎదుర్కోవలసి వస్తున్నది.

## బాలల బొమ్మల టంగుటూరి ప్రకాశం పుస్తకావిష్కరణ ఆవిష్కరణ



టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు,జమ్మి రామారావు రచించిన "బాలల బొమ్మల టంగుటూరి ప్రకాశం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. కోటిపల్లి బస్టాండ్‌వద్ద ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల పార్కులో ఈ కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ సొసైటీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ పార్కులోని ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు తెలుపుతూ, పంతులుగారి జీవిత విషయాలను తెలుపుతూ ఆయన నేటి సమాజానికి ఆదర్శప్రాయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదిరాజు శ్రీనివాస్,డా।।అనసూరి పద్మలత తదితరులు పాల్గొన్నారు.

**యజ్ఞోపవీతం పరమం పవిత్రం! ఈ పత్రిక బ్రాహ్మణులకే అంకితం!!**

# దేశంలోనే అరుదైన మహిళా అర్చకురాలు ఈవిడ!




అన్నిరంగాల్లో మాదిరిగా దేవాలయ అర్చకత్వం చేయాలంటే చాలా కష్టమైన పనే .ఆచార వ్యవహారాలు, ఆగమశాస్త్ర పరంగా మంచి అవగాహన ఉండాలి. కట్టూ,బొట్టూ తో కూడిన పవిత్రతో ఉండాలి. ఉచ్ఛరణలో స్పష్టత ఉండాలి. అర్చకుని చూడగానే నమస్కారం పెట్టేలా వారి నడత,శుభ్రత కూడా ఉండాలి. భక్తుల మనోవాంఛలు నెరవేడడానికి అర్చకుడు వారి సెంటిమెంట్లుగా పరిగణలోకి తీసుకోవలసి ఉంది. భక్తుల వద్ద పూజాసామాగ్రి తీసుకోవడంలోను,వారి ఆదరణగా పలకరించడంలోనో ఎంతో నేర్పు,ఓర్పును ప్రదర్శించాలి.అర్చన చేసే సమయంలో దేవతా విగ్రహాన్ని ఆర్తిగా చూస్తూ,భగవంతుని ఆరాధించాలి. గోత్రనామాలు,స్పష్టతగా చదవగలగాలి,టెంకాయ కొటంటడంలోనూ నేర్పరితనం ఉండాలి,,ఆనక పూజాప్రసాదం ఇచ్చేటప్పుడూ కూడా అర్చకుడు నవ్వుతూ ఇవ్వాలి,ఆరతి ఇవ్వడంలోనూ,అలాగే శఠారి ఇచ్చేటప్పుడు,భక్తుడి అభీష్టం మేరకు వారి



ఆకోరిక చెబుతూ దీవించం ఒక కళ. ఇన్ని తిప్పలు అనేకంటే..ఇంత బాధ్యత ఆలయ అర్చకులకు ఉంటుంది. స్త్రీలకు మైల వంటి అవరోధాలు ఉంటాయి కాబట్టి వారు అర్చకత్వంకు దూరంగానే ఉంటారు. దీనికి అనుగుణంగా దేవుని భక్తిభావంతో నేడు ముందుకు వచ్చిన తొలి మహిళ కథే ఇది.

తమిళనాడుకు చెందిన 28ఏళ్ల సుహంజన గోపీనాథ్ వడియార్ అర్చకురాలిగా నియమింపబడ్డారు. అర్చకత్వం చేస్తూ మరెంతోమంది మహిళలకు ప్రేరణగా నిలవనున్నది, మాడంబాకమ్‌లోని ధేనుపురీశ్వరర్ ఆలయంలో సహంజనను అర్చకత్వం చేయడానికి ఆమె భర్త,మామ ముందుండి ప్రోత్సహించడం విశేషం. “తాను కరూల్ సామినాథన్‌లో మూడేళ్ళు అర్చకత్వాన్ని చదివానని, ఇది ఒక ఉద్యోగ అవకాశంగా తాను భావించలుదని, నిర్మాణాత్మకమైన సాంప్రదాయం ఇదని, అర్చకత్వాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ మహిళలు కూడా ఇది చేయగలరని సందేశాన్ని సమాజానికి ఇవ్వాలను కుంటున్నాని సుహంజన అన్నారు.వాస్తవంగా తమిళనాడులో అర్చకురాలిగా ప్రభుత్వం ద్వారా నియమితురాలైన తొలి మహిళకాదు. ఈమె రెండవ వారు.

**తొలి అర్చక మహిళా అర్చకురాలు**–తండ్రి మరణించడంతో అతని కుమార్తె అర్చకురాలిగా పనిచేయవచ్చని మద్రాస్ హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పిన్నియక్కాళ్ తమిళనాడులోనే తొలి మహిళా అర్చకురాలిగా బాధ్యతలు చేపట్టారు. పిన్నయక్కాళ్ తండ్రి పిన్న తేవార్ మధురైలోని అరుల్మిగు దుర్గా అమ్మన్ కోవెలలో అర్చకురాలిగా పనిచేసేవారు. ఆయనకు ఆరోగ్యం బాగోకపోవడంతో ఆలయంలో ఆయన చేయాల్సిన పనులకు పిన్నియక్కాళ్ చేసేది. కొంతకాలం గడిచాక ఆరోగ్యం క్షీషించి పిన్నతేవార్ 2006లో మరణించాడు. దీంతో ఆయన స్థానంలో పిన్నియక్కాళ్‌కు ఆ బాధ్యతలు ఇవ్వడానికి గ్రామస్థులు ఒప్పుకోలేదు. ఆమె హైకోర్టును ఆశ్రయించడంతో పిన్నియక్కాళ్ అర్చకత్వంనిర్వహించవచ్చని కోర్టు తీర్పు నిచ్చింది. దాంతో అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి 2007లో పిన్నియక్కాళ్‌ను అర్చకునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేగాక ఆయన రాష్ట్ర అసెంబ్లీలో ఇదే విషయాన్ని ప్రత్యేకంగా వెల్లడించడం జరిగింది. తమిళనాడులో ఇప్పటికి ఇద్దరు మహిళలు అర్చకులుగా ఇపుడు పనిచేస్తూ,దేవదేవుల్ని కొలుస్తూ, భక్తులను అలరిస్తూ,గౌరవాభిమానాలు పొందుతున్నారు.



# తిరుపతిలో నిత్యాన్నదాన సత్రం ప్రారంభం

తిరుమల సందర్శించనున్న బ్రాహ్మణ బంధువుల కోసం తిరుపతిలో ఉచిత అన్నప్రసాద వితరణ కేంద్రం ప్రారంభించినట్లు డాక్టరు రామరాజు శ్రీనివాసరావు తెలిపారు. శ్యామలనిత్యాన్నదాన వితరణ కేంద్ర పద్మావతిపురం,తిరుచానూరు రోడ్‌లో,తిరుపతిలో ఆగష్టు 14వతేదీ నుండి ప్రారంభించారు. ఈ కేంద్రంలో వివిధ ప్రాంతాల నుండి తిరుపతి చేరుకునే బ్రాహ్మణులకు స్నానం,సంధ్యావందన చేసుకునే వసతితోపాటు అల్పాహారం,భోజనం ఉచిత సదుపాయాలు కల్పించారు. తిరుపతి నివాసులు ప్రముఖ వ్యాపారవేత్త,ఆధ్యాత్మిక పరాయణుడు శ్రీసాయిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని రామరాజు తెలిపారు. **జిల్లాలోని బ్రాహ్మణులు మరింత సమాచారానికి సెల్:9440437221ను సంప్రదించ వచ్చుని వారు కోరారు.**

# చిన్నదేవాలయాల నిర్వహణ బాధ్యత ఇక అర్చకులకే!!



ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న దేవాలయాల నిర్వహణ బాధ్యతను అర్చకులకు అప్పగించేందుకు దేవాలయశాఖ సమాయత్తమైంది. చాలా ఆలయాల్లో వార్షికాదాయం రూ.లక్షలోపే ఉంటోంది. మరికొన్ని దేవాలయాలు పండుగలు,జాతల సమయంలో కలిపి రూ.2లక్షల లోపు వార్షిక రాబడి ఉంటోంది. ఇలాంటి చిన్న ఆలయాలను అక్కడి అర్చకులకు అప్పగిస్తే,వారు స్థానిక భక్తులు,దాతల ద్వారా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వీలుంటుందని అర్చక సమాఖ్య కోరింది. ఇందుకు అనుగుణంగా దేవాలయశాఖ గ్రీవెన్స్ సెల్ ద్వారా త్వరలో నిర్ణయం తీసుకోనున్నది. రూ.2లక్షలలోపు ఆదాయం ఉన్న ఆలయాలు 21వేల 215 ఉన్నాయి. ఇటీవల దేవాలయశాఖ మంత్రి,ముఖ్య కార్యదర్శి ఆ శాఖ ఉన్నతాధికారులు పి.పీ అర్చక సమాఖ్య అర్చక సంఘాలతో నిర్వహించిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.సెప్టెంబరులో మరికొన్ని ప్రతిపాదనలు–వార్షికాదాయం రూ.5లక్షలపైన ఉండే ఆలయాల్లో అర్చకులకు సేవల వేతన (సర్వీస్ రెమ్యునరేషన్),పథకాన్ని అమలు చేస్తారు. దీనికి సెప్టెంబరు నెలాఖరులోగా ప్రతిపాదనలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రూ.2.25లక్షల వరకు వార్షికాదాయం ఉన్న ఆలయాలు(6బి) 1,289 ఉన్నాయి. వీటిలో వెయ్యికి పైగా ఆలయాలకు రూ.5లక్షల కంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. వాటి కంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. వాటి ఆదాయ వనరులు అన్నింటిని పరిశీలించి,అందులో ఉండే అర్చకులకు ఎంత వేతనం ఇవ్వాలనేది నిర్ణయించనున్నారు.

వంశపారంపర్య అర్చకులు,వారి వయసు 16ఏళ్ళు దాటినవారి పేర్లను దేవాలయశాఖ 43(10) రిజిష్టర్‌లో నమోదు చేసేలా ఆదేశించారు. సెప్టెంబరు నెలాఖరుకు వీటి నమోదుపూర్తి చేయాలని ఉత్తర్వులు జారీచేశారు. అర్చకులకు వైద్య ఖర్చులు,విద్య,గృహనిర్మాణ రుణాలు,గ్రాట్యుటీ తదితరాలు అర్చక సంక్షేమ నిధి నుంచి ఖర్చు చేస్తారు. మూడేళ్ల కిందట ఈ ట్రస్టు బోర్డు గడువు ముగిసింది. దీంతో త్వరలో ఈ బోర్డును ఏర్పాటు చేసేలా నిర్ణయించారు. ఆగమ సలహామండలి గడువు గత ఏడాది డిసెంబరుతో ముగియగా,కొత్త సలహామండలి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

**వంశపారంపర్య అర్చకులకు విధివిధానాలు–** ఆలయాల్లో పనిచేసే అర్చకుల కలలు నిజంచేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. వంశపారంపర్య అర్చకుల గుర్తింపునకు విధివిధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 8రకాల అంశాలకు సంబంధించి ఏ ఒక్క అంశంలో ఆధారాలు చూపినా వారిని సంబంధిత ఆలయానికి వంశపారంపర్య అర్చకత్వానికి అర్హుడిగా గుర్తిస్తూ ఆలయ 43(10) రిజిష్టర్‌లో నమోదు చేయాలంటూ దేవాదాయ శాఖ కమీషనర్ వాణిమోహన్ ఇటీవల రాష్ట్రంలోని రీజనల్ .జాయింట్ కమీషనర్లు,జోనల్ డిప్యూటీ కమీషనర్లు,జిల్లా అసిస్టెంట్ కమీషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత ఎనిమిది అంశాలను ఆ ఉత్తర్వులలో వివరించారు.

**1.**అర్చక ఇనాం భూములను అనుభవిస్తూ ప్రస్తుతం అర్చకత్వం చేస్తున్న వారు సంబంధిత ఆలయానికి వంశపారంపర్య అర్చకునిగా గుర్తించబడతారు. **2.**దరఖాస్తుదారుని తండ్రి లేదా తాతలు ఆలయంలో అర్చకత్వం నిర్వహిస్తే అతడిని ఆ ఆలయానికి వంశపారంపర్య అర్చకునిగా గుర్తిస్తారు. **3.**ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో అమలులో ఉన్న దేవాదాయ చట్టం ప్రకారం ఆలయాల రిజిస్టర్ 25లో గానీ,1986నాటి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ చట్టం ప్రకారం ఆలయ రిజిస్టర్ 38లో గానీ అర్చకులుగా నమోదై ఉన్నవారి వారసులకు సంబంధిత ఆలయ వంశపారంపర్య అర్చకులుగా గుర్తిస్తారు. **4.**అర్చకులందరూ ఒక అవగాహనకు వచ్చిన ఓ వ్యక్తిని సూచించినా అతడిని సంబంధిత ఆలయానికి వంశపారంపర్య అర్చకునిగా గుర్తిస్తారు. **5.**గతంలో కోర్టు ఆదేశాలున్న చోట, అలాంటి వారిని సంబంధిత ఆలయ వంశపారంపర్య అర్చకునిగా అర్హుడవుతారు. **6.**ఎలతాంటి వివాదాల్లేని చోట ప్రస్తుతం ఆలయ అర్చకుడే ఆ ఆలయ వంశపారంపర్య అర్చకుని హోదా పొందవచ్చు. **7.**ఏదైనా ఆలయంలో వంశపారంపర్య అర్చకునికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేనప్పుడు పేపరు నోటిఫికేషన్ ద్వారా అతని నియామకానికి చర్య చేపడతారు. **8.**వంశపారంపర్య అర్చకత్వానికి అర్హత ఉండి ఆలమ అర్చకునిగా పనిచేసిన వారు చనిపోయిన పరిస్థితుల్లో ఆ కుటుంబంలో నిబంధనల ప్రకారం అర్హులు లేనట్లయితే భర్తను కోల్పోయిన అర్చకుని భార్య సూచించిన వ్యక్తి ఆమె జీవితకాలం వంశపారంపర్య హోదా అర్చకునిగా పనిచేయవచ్చు.పై ఎనిమిది అంశాల ప్రాతిపదికన రూ.కోటిపైబడి ఆదాయం ఉన్న ఆలయాల్లో వంశపారంపర్య అర్చకత్వం గుర్తింపు ప్రక్రియను దేవాదాయ శాఖ కమీషనర్ ఆధ్వర్యంలోనే చేపడతారు.రూ.కోటిలోపు ఆదాయం ఉండే 6(ఏ) కేటగిరి ఆలయాలలో ఈ గుర్తింపు ప్రక్రియ రీజనల్ జాయింట్ కమీషనర్ల అనుమతితో చేపడతారు. 6(బీ) కేటగిరి ఆలయాల్లో జోనల్ డిప్యూటీ కమీషనర్లు,6(సీ) కేటగిరి ఆలయాల్లో జిల్లా అసిస్టెంట్ కమీషనర్ల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియకు అనుమతిస్తారు.



# ఓసాధారణ పూజారి,అసాధారణ ఘనత!

**కాకినాడ:** వి.యస్.ఆర్.గోపాల్ అనే ఒక పూజారి,తూర్పుగోదావరిజిల్లాకు చెందిన యేలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలోని సీతారామామచంద్రస్వామి ఆలయంలో పూజారిగా పనిచేస్తున్నారు.కానీ, ఇతడు ఆశక్తితో 9 పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు పూర్తిచేశారు. వంశపారంపర్యగా చేస్తున్న అర్చకత్వాన్ని కొనసాగిస్తూనే **M.Sc.,** (ఫిలాసఫీ),**M.A.,**(ఇంగ్లీషు),**M.A.,**(తెలుగు),**M.A.**యం.యస్.స(పొలిటిక్స్), **M.A.**(ఎకనమిక్స్),**M.Lisc.,**(లైబ్రరీయన్), మరియు **M.Ed.,** చేశారు. ఈ పోస్టుగ్రాడ్యుయేషన్ ఆంధ్ర యూనివర్శిటీ మరియు ఆచార్య నాగార్జున యూనివర్శిటలలో దూరవిద్య ద్వారా తొమ్మిది పోస్ట్‌గ్రాడ్యుయేషన్ డిగ్రీలు పొందారు.వి.యస్.ఆర్.గోపాల్‌కు అనేక ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. కాకినాడ ప్రభుత్వ వైద్యశాలలోమనస్తత్వ (సైకాలజి) శాఖలో ఉద్యోగం వచ్చినా, తాను చేసే వంశపారంపర్య అర్చకత్వాన్ని వదలిపెట్టకుండా ఈ వృత్తినే తాతతండ్రుల నిర్వహించారని, తాను కూడా ఈ వృత్తిపై ఉన్న మక్కువతో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇపుడు చేసిన తొమ్మిది పి.జీలతో పాటు మరో ఆరు పి.జీలు కూడా చదవాలన్న కోరిక ఉందని ఆయన అన్నారు.తమ వంశస్థులు తనకు జన్మతోపాటు సంక్రమింపచేసిన పౌరోహిత్యం,హిందూధర్మాన్ని వీడలేనని తెలిపారు.సైకాలజీలో నైపుణ్యత రావడం వల్ల ఎంతోమంది విద్యార్థులు అతని వద్దకు వచ్చి శిక్షన పొందుతున్నారు. తెలతెలవారక ముందే 5గంటలకు నిద్రలేచి,మధ్యాహ్నం 1గంట వరకు మరియు సాయంత్రం 4గంటల నుండి 8గంటల వరకు అర్చకత్వాన్ని చేస్తున్నారు. ఆయన భార్య కూడా డబుల్ యం.ఏ., చేశారు. గోపాల్ కొడుకు 10వ తరగతి చదువుతున్నాడు. ఇతనిని ఎంతో మంది ప్రశంసలు అందుకున్నారు.అర్చకత్వం చేస్తూ హిందూధర్మం పాటిస్తూ 9పి.జీ. కోర్సులు చేయడం సాధారణమైన విషయం కాదు, ఇది అసాధారణమైన విశేషం.ఈ యువకుని నేటి బ్రాహ్మణ యువత ఆదర్శంగా తీసుకునా ఉన్నత స్థాయికి ఎదగాలని **"యజ్ఞోపవీతం"** కోరుకుంటున్నాది.

# పండుగలు - ఎందుకు జరుపుకోవాలి? ఎలా జరుపుకోవాలి?

**ప**విత్రమైన దినాలలో పండగలు జరుపుకోవడం మన ఆచారం. తత్త్వబోధనలను వినడం ద్వారా, పురాణాది కథల ద్వారా సామాన్య జనులు కూడా ఎంతో కొంత ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సంపాదించినా, పూజ పునస్కారాలు, కొంత కర్మకాండ లేకుండా వారికి తృప్తి, మనశ్శాంతి కలుగవు. నోములు, దీక్షలు, వ్రతాలను పాటించడం వల్ల పూజలు, పండుగ దినాల వల్ల ఇటువంటి తృప్తి వారికి దొరుకుతుంది.వీటిని ఆచరించిన ఫలితంగా ఇంద్రియ నిగ్రహం, మనశ్శాంతి, ఆనందం లభించడమే కాక సమాజంలో ఐకమత్యం, పరస్పర సహాయ సహకారాలు పెంపొంది, మన సంప్రదాయాలు, సంస్కృతీ పరిరక్షణ కూడా జరుగుతుంది. మనస్సును నిరంతరం తత్త్వ విచారణలో నిమగ్నం చేయడం అందరికీ సాధ్యమయ్యే విషయం కాదు. అలాంటి సమయాల్లో మనస్సు విషయసుఖాలపైకి పోకుండా నిరోధించటానికి కూడా పూజలు, పండుగ దినాలు దోహదపడతాయి.

అటువంటి విశేష దినాల్లో ఇతర దినాలకంటే విశేషంగా దైవపూజ, ధ్యానం, సంకీర్తనలు చేయటానికి ప్రయత్నించాలి. ఈ రోజుల్లో రకరకాల పిండివంటలతో మనం ఆరగించే విందు, ఎక్కువ జపధ్యానాదులు అనుష్ఠించి మనం స్వీకరించవలసిన ఆధ్యాత్మిక విందుకు ప్రతీక. కాని కేవలం పిండి వంటలు ఆరగించడంతోనే ముగిసే పండుగలకు అర్థం ఉండదు. పర్వదినం సెలవు దినం అవుతుంది అంతే. ఈ పండుగ, పర్వదినాలు మహాపురుషుల పుట్టినరోజులై ఉంచవచ్చు. ఉదా :- శ్రీరామనవమి, కృష్ణాష్టమి లాంటివి. లేదా మనదేశపు ధార్మిక, సాంస్కృతిక చరిత్రలో మైలురాళ్ళు కావచ్చు. ఉదా : గీతాజయంతి, లేదా ప్రకృతిమాతకు మనం కృతజ్ఞతలను సమర్పించే ఏరువాక, సంక్రాంతి మొదలైనవి కావచ్చు. దీపావళి, దసరా లాంటి పండుగలు పురాణ ప్రాశస్త్యం కలిగినవి.

ఇటువంటి రోజుల్లో విశేషంగా ఉపవాసం, ఇంద్రియ నిగ్రహం, దైవపూజ, పెద్దలకు నమస్కరించి వారి ఆశీస్సులు పొందడం, తర్వాత బంధుమిత్రులతో విందుభోజనం చేయటం, పరస్పరం గృహాలకు వెళ్ళి కానుకలు ఇచ్చిపుచ్చుకోవటం మొదలైనవి సాంప్రదాయంగా వస్తున్నాయి. అయితే ఇవేవీ కూడా పర్వదినాలలో ఆచరించవలసిన జపతపాలకు ఆటంకంగా పరిణమించకూడదు. ఉత్తరభారతంలో దసరా కాలంలో శ్రీరామలీల, దుర్గాపూజ ఎంత ఆర్భాటంగా జరుపుకుంటారో, దక్షిణ భారతంలో వినాయక చతుర్థి, శివరాత్రిలను ఘనంగా నిర్వహిస్తారు. హెూలీ, శ్రీకృష్ణాష్టమి ఇత్యాది పండుగలను అన్ని ప్రాంతాలవారు వైభవంగా జరుపుకుంటారు. మనందరం ఈ పండుగలను, పర్వదినాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకుని, మన హిందూ మన వైశిష్ట్యాన్ని, మహత్వాన్ని పెంపొందించాలి. మన భావితరాలకు సైతం మన పండుగ, పర్వదినాల విశేషాలను, మహత్తును తెలిసేట్లు చేసి, వారూ మన సంప్రదాయాలను అనుసరించేలా చేయాలి.


# తెలంగాణలో ఘనంగా విద్వత్సమ్మేళనం

**తెలంగాణ విద్వత్సభ పంచమ వార్షికోత్సవంలో శుభకృత్ నామ సంవత్సర పండుగల నిర్ణయం జరిగింది**






. ఈ కార్యక్రమం భాగ్యనగరంలో శ్రీరామభద్ర క్షేత్రం,తూంకుంటలో ఆగష్టు 7వతేదీన జరిగింది. కొగకండ్ల రాధాకృష్ణ శరంమ బృందంచే భక్తి సంగీత కార్యక్రమం, పుష్పగిరి మహాసంస్థాన పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ అభినో ద్ధండ శంకరభారతీస్వామివారిచే జ్యోతి ప్రకాశంతో సభా ప్రాంగణం ఆరంభమయ్యింది. మరుమాముల వేంకట రమణశర్మ అతిథులను స్వాగతించారు. ఈ సభకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన స్వామివారితోపాటు సభాధ్యక్షులుగా విద్వత్సభ ఉపాధ్యక్షులు తి.న.చ.సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి,విశిష్ట అతిథులుగా పురాణం మహేశ్వరశర్మ,శాస్త్రుల వెంకటేశ్వర శర్మ,దోర్భల ప్రభాకరశర్మ,శంకరమంచి రామకృష్ణశర్మ,సాగి కమలాకరశర్మ,గౌరిభట్ల సత్యనారాయణశర్మ పాల్గొన్నారు. దివ్యజ్ఞాన సిద్ధాంతి కార్యదర్శి నివేదిక సమర్పించిన అనంతరం అతిథుల ప్రసంగించారు. శుభకృత్ నామ సంవత్సర పండుగలు ఏతేదీన జరుపుకోవాలో సభలో ప్రకటించడం జరిగింది. దీని ప్రకారమే తెలంగాణ ప్రభుత్వం పండుగలను ఆయా తేదీలలో ప్రకటిస్తూ,అదేరీతిలో ప్రభుత్వ సెలవులను ప్రకటించడం జరుగుతుంది. గత నాలుగు సంవత్సరాలుగా ఇదేరీతిలో జరుగుతున్నది. పండుగల తిథులనుబట్టి,నక్షత్రాలను బట్టి ప్రజల్లో ఎలాంటి మీమాంస,అనుమానాలకు తావు లేకుండా ప్రభుత్వమే పండుగల తేదీలను,సెలవు తేదీలను ప్రకటిస్తున్నది. ఈనిర్ధారణ ప్రకటిత పండుగల జాబితాను 2022లో అమలుపర్చాలని కోరుతూ ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి కి అందజేశారు. ఈ రీతిలో దేశంలో మరే రాష్ట్రంలో జరగడంలేదు. తెలంగాణలో హిందువుకు ఇదో గొప్ప వరం.



## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య మాజీ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులుమధుసూధనశాస్త్రి ఇక లేరు

రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘాలసమాఖ్యకు మాజీ అధ్యక్షులు,ప్రముఖ వైద్యులు,సమాజ సేవాభిలాషి,మృదు స్వభావి డాక్టర్ పి.మధుసూధనశాస్త్రి (85) ఇక లేరు. వీరు నెల్లూరు పొగతోటలో నివాసం. ఆగష్టు 22వతేదిన ఆదివారం ఉదయం. 7.30కి స్వర్గస్తులయ్యారు. వీరికి ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె కూడా వైద్యవృత్తిలో రాణిస్తున్నారు. మరో కుమార్తె మాత్రం పి.జి చదివినా గృహిణిగా ఉన్నారు. నెల్లూరు నగరంలోనే గాక,జిల్లాలోనే వైద్యునిగా మంచి హస్తవాచిగా పేరుపొందారు. బీదవాళ్ల పాలిట ఆపద్బాంధవునిగా ఖ్యాతి గడించారు. 1958లోనే వీరు యం.బి.బి.యస్ మద్రాస్ మెడికల్ కాలేజిలో చేసి జిల్లానే తొలి సర్జన్ అయ్యారు. ఇంగ్లాండు,ఫ్రాన్స్,ఈజిప్ వంటి పలు దేశాల్లో పర్యటించి వైద్యరంగంలో తన ప్రతిభాపాటవాలను చాటుకున్నారు. ఇండియన్ మెడికల్ రాష్ట్ర శాఖకు,అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియాకు రాష్ట్ర అధ్యక్షులుగా విశేష సేవలు చేశారు. 1991లో నెల్లూరు మున్సిపల్ కౌన్సిలర్‌గా కూడా సేవలందించారు. వీరు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్యకు అధ్యక్షులుగా బ్రాహ్మణులకు పలు సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్యకు ఇలాంటి వ్యక్తులు అధ్యక్షులుగా ఎన్నికకాబడేవారు. ఇప్పుడు ఎవరికివారే స్వయం ప్రకటిత అధ్యక్షులుగా ప్రకటించుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. సేవా భావం కొరవడింది. నాయకత్వం లక్షణాలు లేకపోయిన నాయకులు అవుతున్న పరిస్థితి ఈరోజుల్లో ఏర్పడుతున్నది. ఇదంతా ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణులు చేసుకున్న దౌర్భాగ్యం అనక మానదు. శాస్త్రి అనే వ్యక్తి రాష్ట్ర సమాఖ్య అధ్యక్షునిగా పనిచేశారన్న విషయమే నేటి బ్రాహ్మణ సంఘాల నాయకులకు తెలియదని భావించాలి. ఎందుకంటే రాష్ట్రసంఘాలకు ప్రాతినిధ్యం వహించేవారు ఎవరూ నివాళులు,శ్రద్ధాంజలిని వెలిబుచ్చినవారు లేరు మరి.

## బ్రాహ్మణులకు జంధ్యం ఎంతముఖ్యమో. యజ్ఞోపవీతం పత్రిక అంత అవసరం!!



# ఉదయం సన్యాసాశ్రమం.. సాయంత్రం పరమపదం!

**బ్రహ్మశ్రీ మాణిక్య సోమయాజులు వారి మహర్ధశ ఇది!**

**వే**ద విద్యాప్తిలో దేశంలోనే అగ్రగణ్యుడు,చతుర్విదాలకు భాష్యం చెప్పిన జ్ఞానఖని,తెలంగాణ ముఖ్యమంత్రి కే. చంద్రశేరరావు చే స్వర్ణకంకణతో సత్కరించబడిన మహామనిషి,విశిష్టసేవా పురస్కారంతో ప్రభుత్వంచే గౌరవింపబడిన మేథావి బ్రహ్మశ్రీ మాడుగుల మాణిక్య సోమయాజులు(81) అస్తమించారు.వీరు తెల్లవారుఝామున సన్యాస ఆశ్రమాన్ని స్వీకరించిన,ఆయన శ్రీ బ్రహ్మానంద తీర్ధ మహాస్వామిగా దీక్షానామం పొందారు.విధవశాత్తు ఆరోజు సాయంత్రమే పరమపదించారు. సన్యాసాశ్రమం స్వీకరించడానికి ముందు తాను నిష్క్రమించే సమయం ఆసన్నమైనదని శిష్యులతో చెప్పడం ఆయన దివ్యదృష్టికి నిదర్శనం. వేదవిద్యావ్యాప్తి కోసం కృషిచేసిన వారిలో భారతదేశంలోనే మాణిక్య సోమయాజులు అగ్రగణ్యులు. చతుర్వేదాలకు భాష్యం చెప్పగల పాండిత్యం ఆయనకే సొంతం.ఆరు వశాబ్ధాలుగా వేద విద్యాదానం చేశారు. వేదపాఠశాలలను నెలకొల్పి వందల శిష్యులకు వేదవిద్యాదానం చేశారు. ఉత్తప్రదేశ్‌లోని కాశీక్షేత్రానికి వెళ్ళి మూడేళ్ల వేదవిద్యార్ధులను తీర్చిదిద్దారు. ఆ సమయంలో తెలంగాణ నుంచి కాశీ క్షేత్రానికి వెళ్లే భక్తుల కోసం దాతల విరాళాలతో కేదార్‌ఘాట్ లో 400గజాల స్థలాన్ని సేకరించారు. గంగాతీరంలో భూదానం కార్యక్రమం నిర్వహించిన ఆయన్ను ఆయుత చండీయాగం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు 2018లో స్వర్ణకంకణంతో సత్కరించారు.వందలాది సన్మాన సత్కారాలు పొందిన మహానుభావులు. ధార్మిక ప్రవచనాలు చెప్పడంలో మంచిదిట్ట అని వీరికి పేరు కలదు. వేదాల్లోని విశిష్టతను వివరిస్తూ,అనర్గళంగా ధార్మిక ప్రవచనం చేయటంలో ఆయనకు ఎవరూ సాటిలేరు. వీరు వీరి తలిదండ్రులకు 19వ సంతానం. ఇంట్లోని అందరూ వేదాధ్యయనం చేసినవారే.ఇంతటి మహానుభావుడ్ని మనం కోల్పోవడం భారతదేశానికి గ్రహణం లాంటిది.

# సామవేదం వారికి "శ్రీశంకర దిగ్విజయ ప్రవచన చతుర"బిరుదు ప్రదానం



**బ్ర**హ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారికి బెంగళూరు ఋషిపీఠం సత్సగం వారు భాగ్యనగరంలోని శ్రీక్షిప్రగణపతి దేవాలయ ప్రాంగణం (సాకేత్ కాలని,కాప్రా)లో ఆగష్టు 14వతేదీన శ్రీశంకరవిజయం' ప్రవచ యజ్ఞ సందర్భంగా '**శ్రీశంకర దిగ్విజయ ప్రవచన చతుర**"అనే బిరుదు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి డా॥ వ్యాకరణం ఆంజనేయశాస్త్రి,రాధాకృష్ణప్ప నిర్వహణలో **సమన్వయ సరస్వతి,వాగ్దేవీ వరపుత్ర బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మచే శ్రీశంకర విజయం ప్రవచ మహాయజ్ఞ కార్యక్రమం జరిగింది.**గత మూడు దశాబ్దాలుగా జగద్గురువులు ఆదిశంకరాచార్యుల వాఙ్మయమే కాక ఏ ప్రవచాలు చెప్పినా ఆదిశంకరుల హృదయావిష్కరణే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్న సామవేదం వారికి శ్రీశ్రీశ్రీ భారతీతీర్ధ మహాస్వామివారు మరియు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వాములవారి ఆశీస్సులతో ఈ బిరుదు ప్రదానం జరిగినట్లు వారు వెల్లడించారు.ఈ సభకు వేదాంతవేత్త ముదిగొండ శంకరశర్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి బిరుదు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.వి.సుబ్రహ్మణ్యం,గౌరవ అతిథిగా హాజరయ్యారు.

# బ్రాహ్మణ సేవ సామ్రాట్ బిరుదుతో అప్పయ్యకు ఘన సత్కారం



**ఆ**ంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేటకు చెందిన ప్రముఖ పురోహితులు,ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అర్చక,పురోహిత విభాగం ప్రధాన కార్యదర్శిమామిళ్ళపల్లి అయ్యప్పను ఆగష్టు 15వతేదీన ఘన సత్కారం జరిగింది. హైదరాబాద్‌లోని లలిత కళా సమాఖ్య,శ్రీకృష్ణ సంస్ధాన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగష్టు 15వతేదీన అమీర్‌పేటలోని హోటల్ సితార్‌లో ఘనంగా సన్మానించారు. వీరికి సువర్ణ కంకణంతోపాటు **"బ్రాహ్మణ సేవ సామ్రాట్"** అనే బిరుదుతో సత్కరించారు. వీరి తల్లితండ్రులు మామిళ్ళపల్లి రాధాకృష్ణ,శ్రీమతి రాధాదేవి,అయ్యప్ప భార్య శ్రీమతి మౌనికలకు మరియు రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి సురేష్,కోశాధికారి పురుషోత్తమశర్మ, వెల్లాల మధుసూధనశర్మ,జలావల్లభుల కిరణ్‌శర్మ,కందర్పప్రకాష్,దీక్షితుల రామకృష్ణశర్మ,వెంట్రాప్రగడ ఆదినారాయణమూర్తి, నూనేపల్లి వీర్రాజు,బోండా కాశి,దత్తు,కాశీసాయి,జగన్,రాజేష్ తదితరులు హాజరయ్యారు.

# చిన్న ఆలయాలకు ఇక చింత లేదు.



***తిరుమల తిరుపతి దేవస్థాన ఇక నుండి ప్రతి ఏటా రూ. 40కోట్లు కామన్ గుడ్ ఫండ్‌కు బదలాయింపు ఆదాయంలేని దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలు,శిధిలమైన ఆలయాల అభివృద్ధికి ఈ నిధుల వినియోగం–***

రాష్ట్రంలో నిత్యం ధూపదీపనైవేద్యాలకు నోచుకోని వందల ఆలయాలకు మంచి రోజులు రానున్నాయి. శిథిలావస్థలో ఉన్న ఆలయాల పునర్నిర్మాణం,ఆగమ,వేద పాఠశాలల నిర్వహణ, ధూప,దీప నైవేద్య వంటి కార్యక్రమాలకు నిధులను వినియోగించే కామన్‌గుడ్‌ఫండ్‌ను ఏటా కేటాయించే నిధులను రాష్ట్రప్రభుత్వం పెంచింది. దీంతో ఇక నుంచి ఒక్క తిరుమల తిరుపతి దేవస్థానం పుంచే ఏటా రూ. 40కోట్లు ఈ ఫండ్‌కు కేటాయిస్తారు. ఇప్పటివరకు ఎన్నో ఏళ్లుగా తిరుపతి దేవస్థానం రూ. 1.25కోట్లు మాత్రమే సి.జి.ఎఫ్‌కు నిధులు కేటాయిస్తోంది. కానీ దేవాదాయశాఖ ఆధీనంలో ఉండే శ్రీశైలం,శ్రీకాళహస్తి,విజయవాడదుర్గ గెడి వంటి దాదాపు తొమ్మిది ఆలయాలు అంతకంటే ఎక్కువ మొత్తంలోనే ఈ ఫండ్‌కు ఇస్తున్నారు. శ్రీశైలదేవస్థానం దాదాపు రూ. 11కోట్లు వరకు అందజేస్తుండగా, శ్రీకాళహస్తి ఆలయం రూ. 8కోట్లు,బెజవాడ దుర్గగుడి రూ. 7కోట్లు,అన్నవరం ఆలయం రూ. 5కోట్లు,ద్వారకాతిరుమల రూ. 4.28కోట్లు, సింహాచలం దేవస్థానం రూ. 4.54కోట్లు కాణిపాకం ఆలయం రూ. 3.72కోట్లు,దాకా నిధులు సి.జి.ఎఫ్‌కు బదిలీ చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపింది.ఏటా ఐదు లక్షలకు పైబడి ఆదాయం ఉండే ఆలయాల నుంచి వాటి ఆదాయంపై తొమ్మిది శాతం చొప్పున సీజీఎఫ్‌కు నిధులు కేటాయిస్తారు. వీటితో అవసరమైన శిధిల ఆలయాలకు నిధులు కేటాయించి వాటి నునర్నిర్మాణం లేదా ఆధునీకరణ పనులు చేపడతారు. ఆగమ,వేద పాఠశాల నిర్వహణ కూడా ఈ నిధులు ఉపయోగిస్తారు.ఆదాయంలేని గ్రాయమీణ ప్రాంతాల్లోని ఆలయాల నిత్య ధూపదీప నైవేద్యాలకు అక్కడి అర్చకునికీ కొంత మొత్తం చెల్లిస్తారు. రాష్ట్రంలో దేవాదాయశాఖ నిర్వహణలో రూ. 5లక్షలలోపు ఆదాయం కలిగిన దేవాలయాలు 1500వరకుఉన్నాయి. వీటద్వారా కూడా ఏటా సి.జీ.ఎఫ్ కు రూ. 80కోట్ల నుంచి 92కోట్ల నిధులు సమకూరుతున్నాయి. **డీ.డీ.ఎస్ పథకం–** దివంగిత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖరరెడ్డి హయాంలో 2008లో డీడీఎస్ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టారు. తొలిసారి 23జిల్లాల్లో 1610ఆలయాలకు ఈ పథకం ద్వారా నిధులు కేటాయించారు. ప్రస్తుతం 1660 ఆలయాలకు ఈ పథకం వర్తింప చేస్తున్నారు. కానీ మరో 5వేల 119 ఆలయాలకు ఈ పథకం నుంచి నిధులు కేటాయించనున్నారు.

## అయోధ్యే శ్రీరామజన్మభూమని తెలిపిన ప్రథమసాక్షి గ్రుడ్డివాడని మీకు తెలుసా?



న్యాయవాది పరాశరన్



సాక్షిరామబద్రాచార్య

**సుప్రీంకోర్టులో అందరినీ ఆశ్చర్యపరిచిన ఘటన ఇది !!**

అయోధ్యే రామజన్మభూమని వాదించింది ప్రముఖ న్యాయవాది పరాశరన్. రామజన్మభూమి అయోధ్యే అని రుజువు చేసేందుకు ఏదైనా ఆధారం తెలపండి అని ఎమినెంట్‌జడ్జీల టీము అడిగింది.దానికి పరాశరన్ ప్రథమసాక్షిని ప్రవేశపెట్టారు.ప్రథమసాక్షిగా కళ్ళులేని వ్యక్తిని ప్రవేశపెట్టారు. దానికి కోర్టులో జడ్జీల టీముతో సహా ఆశ్చర్యపోయారు. ఆయన పేరు రామభద్రాచార్య. ఆయన వేదాలలో తెలిపిన శ్లోకాలను చదివి ఎన్నో అధ్యాయం లో ఎన్నో శ్లోకంలో ఉన్నదో వివరించారు.దానికణుగుణంగా వెల్లడయ్యింది. **ఋగ్వేదంలో పేర్కొనబడిన శ్లోకంలో వివరణగా సరయూనదికి ఇంత దూరంలో అయోధ్యలో రామజన్మభూమి ఉన్నదని వివరించబడింది.** ఇది కళ్ళులేని ఒక వ్యక్తి తెలియజేయడం ఆశ్చర్యపరిచింది.సాక్ష్యం చెప్పిన రామభద్రాచార్య 22భాషల్లో పరిజ్ఞానం ఉంది. అనర్గళంగా మాట్లాడగలడు. వీరు ఏకసంథాగ్రహి, ఒక్కసారి ఆయన ముందు చదివితే, ఆయన ఇట్టే నేర్చుకోగల నేర్పరి. వీరి తండ్రి వీరికి పెట్టిన పేరు గిరిధర్,శ్రీరామచరిత మానసంను ఆయన ఎల్లప్పుడూ వల్లెవేస్తూనే ఉంటారు. వీరికి 2015లో కేంద్ర ప్రభుత్వం **పద్మవిభూషణ్‌**తో సత్కరించింది. వందలాది పుస్తకాలు వ్రాశారు. ఆయన చెబితే వేరొకరు వ్రాసేవారు.శ్రీరామభద్ర వికలాంగుల యూనివర్శిటీ స్థాపించి. వేలాది మందికి వినియోగపడుతున్నారు.ఇంతటి మేథావి కోర్టుకు వచ్చి రామజన్మ భూమి విషయంలో సాక్ష్యం ఇవ్వబట్టే అయోధ్యే రామజన్మభూమి అని జస్టిస్ టీము వెల్లడించేలా చేయగలగడం విశేషం. ఇలాంటి వారి గురించి ఎక్కడా వివరాలు పత్రికల్లో సైతం తెలుపకపోవడం చాలా శోచనీయం. ఇలాంటి మేథావుల గురించి మనం తెలుసుకోవాలి.

స్వయంకృషిని మించినది ఏదీ లేదు.

# 2023 ఆఖరి నుంచి అయోధ్య రాముడి దర్శనం



న్యూఢిల్లీ:అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారమే వేగంగా సాగుతున్నాయి. 2023 సం॥ నుంచి అయోధ్యలో శ్రీరాముడి దర్శనానికి భక్తులను అనుమతించే అవకాశం ఉందని రామమందిరం ట్రస్టు వర్గాలు తెలిపాయి. మొత్తం నిర్మాణం 2025 నాటికి పూర్తవుతుందని వెల్లడించాయి. ప్రధాన ఆలయం మూడు అంతస్తులతో ఉంటుందని,ఐదు మండపాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇంతేగాక ఆలయం పొడవు 360 అడుగులు,వెడల్పు 235అడుగులు,ఒక్కో అంతస్తు ఎత్తు 20 అడుగులు,మందిరం గ్రౌండ్ ఫ్లోర్‌లో 160, తొలి అంతస్తులో 132, రెండో అంతస్తులో 74 స్తంభాలు ఉం టాయి.గ్రౌండ్ ఫ్లోర్ నుంచి గర్భగుడి శిఖరం 161 అడుగుల ఎత్తు ఉంటుంది.రామ మందిర నిర్మాణం,దేవుడి దర్శనం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 2024లో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. అంతకంటే ముందే మందిర నిర్మాణం పూర్తయి దర్శనాలకు అనుమతి లభిస్తే అధికార భారతీయ జనతాపార్టీకి గణనీయంగా లబ్ది చెందడం ఖాయమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బి.జె.పికి మరో ప్రచార అస్త్రంగా సిద్ధమవుతుందని భావిస్తున్నారు.

# కర్ణాటక హన్నూర్ బ్రాహ్మణ సంఘ పరాధికారి ఎన్నిక.



కర్ణాటకలో జమఖండి పట్టణంలోని ఉత్తరాధి మఠంలో 20వ వార్షిక సాధారణ సభ మరియు నూతన పరాధికారి ఎన్నిక జరిగింది. పండిత సంతోషాచార్య ప్రసంగిస్తూ బ్రాహ్మణులు అందరూ కలసి ఒకటై ఉండాలని,ఈరోజుల్లో బ్రాహ్మణులు సంఘటితమై పోరాడాల్సిన అగత్యం ఏర్పడిందని,ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందుకోవాలంటే మనం సంఘటితమవ్వాలని కోరారు. సంఘ నూతన అధ్యక్షులుగా రాఘవేంద్ర అయాచిత,మహిబూ సమితికి గీతాకులకర్ణిచపల్లవి,ఉపాధ్యక్షులుగా రమాదేశపీండే, ఎంపిక జరిగింది. ప్రధాన కార్యదర్శిగా నారాయణ పెండసె,కోశాధికారిగా సురేష్ శుక్ల,సలహా సమితికి డా॥ ఎమ్.డి.బాగలకోట,వి.ఎస్.జోషి,పి.వి.కులకర్ణి,వాదిరాజ గలగలి, ప్రహ్లాద ఉపాశ్య,అనిల్ ఖుక్ల,రాజేశ్వరి గలగాలి,శ్రీదేవి కులకర్ణి విజయాదేశ్‌పాండే ఎంపికయ్యారు.(వెంకటదాస శాస్త్రి,షోలాపూర్)

# నేషనల్ హ్యూమన్ రైట్స్ మహిళా శిశు సంక్షేమ రాష్ట్ర కార్యదర్శిగా





నేషనల్ హ్యూమన్ రైట్స్ మహిళా శిశు సంక్షేమ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీమతి చల్లా తులసిని నియమించారు. పశ్చిమగోదావరిజిల్లా బ్రాహ్మణ మహిళా సమాఖ్య కార్యదర్శిగా ఉన్నారు.

# హైదరాద్‌లో బ్రాహ్మణభవన్ ఆధ్వర్యంలో పేద,మధ్యతరగతి వారికి ఉచిత మందులు!


హైదరాబాద్‌లోని బ్రాహ్మణభవన్ ఆధ్వర్యంలో పేద,మధ్యతరగతొ బ్రాహ్మణులకు ఉచిత మందులు అందించే కార్యక్రమం ప్రారంభించారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని బ్రాహ్మణులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని సంస్థ వ్యవస్థాపకులు కళ్ళె గిరి ప్రసాదశర్మ తెలిపారు. వైద్యసహాయం కొరకు-సెల్: 8106471244వాట్సాప్‌కు మీ వివరాలు తెలిపితే,వారు వివరాలు తీసుకుంటానికి మీకు ఫోన్ చేస్తారు. ఇతర మరింత సమాచారం కొరకు-బ్రాహ్మణ్ భవన్,రెడ్డి మహిళా హాస్టల్ దగ్గర,నారాయణ గూడ,హైదరాబాద్‌ను సంప్రదించవచ్చు.

# తెలంగాణలో 57ఏళ్లకే వృద్ధులకు పెన్షన్,



తెలంగాణలో 57ఏళ్ళకే వృద్దాప్యపు పెన్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వ నిర్ణయించడమే గాక, జి.ఓను కూడా విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 60ఏళ్ళకు పెన్షన్ ఇస్తున్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు తొలిసంతకం చేస్తూ 60ఏళ్ళవారికి ప్రస్తుతం ఉన్న రూ.2000ను ఏడాదికి రూ.రూ.250/-చొప్పున పెంచుతూ తన ఐదేళ్ళలో రూ.3వేల వరకు పెంచగలనని హామీ ఇచ్చారు. రెండవ ఏడాది రూ.250/పెరగలేదు. కే.సి.ఆర్ వృద్ధులకు రూ.3000/- పెన్షన్ ప్రకటించి,ప్రతినెలా ఇస్తున్నారు. 60ఏళ్ళఖు ఇచ్చే పెన్షన్ వయసును 57ఏళ్ళకే పెన్షన్ ఇవ్వనున్నారు.

ప్రపంచానికి మార్గదర్శనం చేసేవారు లోకం తీరుకంటే విలక్షణమైన వారుగా ఉండరాదు.



# ధర్మసందేహాలకు సమాధానాలు

బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి, సెల్: 9848666973.

**శ్రీయు. చంద్రశేఖరశర్మ, బెంగళూరు.**

***1. ప్రశ్న: విఘ్నేశ్వరుని పెండ్లికి వెయ్యి విఘ్నాలంటారు. ఎందులకు?***

***జవాబు:*** విఘ్నేశ్వరుని భార్యలయిన సిద్ధిలక్ష్మి, బుద్ధిలక్ష్మి అనే ఇద్దరు కన్యలూ క్షీరసాగర మథన సమయంలోనే జన్మించారు. ఆనాడే మహాగణపతికి సమర్పింపబడ్డారు. సముద్రంలో పుట్టిన వానిని కేటాయించటంలో వీరు గణపతికి చెందారు. కానీ వివాహం మాత్రం జరగలేదు. ఏవో విఘ్నాలతో ఆటంకాలు వచ్చివారు ఉపబ్రహ్మలలో ఒకడయిన విశ్వదర్శివద్ద పెరుగుతూ ఉన్నారు. చివరకు సర్వ గంగాధిపత్యం ఇచ్చి పట్టాభిషేకం చేయవ లసిన సమయంలో నారదుని సూచనమేరకుబ్రహ్మ విష్ణుమహే శ్వరులు పూనుకొని విశ్వదర్శిని పిలిపించి, ఆయన వద్ద గల సిద్ధి లక్ష్మి, బుద్ధి లక్ష్ములతో విఘ్నేశ్వరునకు వివాహం జరిపించారు. అలా నిశ్చయమయాక విఘ్నాలనేకం వచ్చి కొన్ని వేల సంవత్స రాలకు పెళ్ళి జరిగినందున ఆ సామెత వచ్చింది.

***2. ప్రశ్న: వినాయకునికి తుండము ఎడమవైపుకు /కుడివైపుకు ఉన్నట్లు కొన్ని ప్రతిమలలో కనిపిస్తుందిఎందులకు? వాటికి ఫలితము లేవి?***

***జవాబు:*** ఒకమారు పరశురాముడు శివ సందర్శనార్థం కైలాసం వచ్చాడు. ద్వారం వద్ద నున్న గణపతి ఇప్పుడు దర్శింప వీలు లేదని అడ్డుకున్నాడు. దాంతో పరశురామునకుకోపం వచ్చింది. ఇర్వురిమధ్యా భయంకరమయిన యుద్ధం జరిగినది. ఆ సమ యంలో వినాయకుడు పరుశురాముని తన తుండంతో ఎత్తి దూరంగా విసిరాడు. అటువంటి గండ్ర గొడ్డలితో ఒక్క వేటు వేస్తే గణపతి దంతంవిరిగిపడింది. ఎదురుగా ఉండే కుడి వైపు గొడ్డలి తో కొట్టినప్పుడు ఎదుటివాని ఎడమ దంతమే విరుగుట సహజం. కాబట్టి కుడి దంతముతో ఉండుటయే సముచితంగా భావిస్తారు. ఘంటముగా వినియోగిస్తూ వ్యాసులవారు చెప్పిన భారతాన్ని వ్రాయటం జరిగింది. రెండు వైపులా భావించే వాడు ఎడమ దంతము కలవాడు ఇహము నిచ్చేవాడని, కుడి దంతము కలవాడు వరము నిచ్చేవాడని చెప్తారు.

***3. ప్రశ్న: వినాయకుడు "కోరిన విద్యలకెల్ల ఒజ్జ"ఎట్లుఅయ్యారు?***

***జవాబు:*** వినాయకునకు ఉన్న ముఖ్యమయిన శక్తులు రెండు. అవి. 1. సిద్ధి శక్తి, 2. బుద్ధిశక్తి. సిద్ధిశక్తి ఉన్న కారణంగానే కార్యసిద్ధి కోసంఏ కార్యం తలపెట్టగా ముందుగా ఆయనను పూజిస్తాము. రెండవదయిన బుద్ధిశక్తి ఉన్న కారణంగానే వేద వ్యాస మహర్షి లక్ష శ్లోకాల భారతం లోకానికందీయ దలచి మంచి విద్యావంతు డయిన వ్రాయసకల్పించి, గణనాథుని అను గ్రహింపుమని బ్రహ్మను కోరగా, బ్రహ్మదేవుడు వినాయకుని సూచించాడు. ఆ గణపతే శరవేగంతో భారతమంతన వ్రాసి పెట్టాడు. గణపతులలో విద్యా గణపతి ఒకడు. విద్యాలయాలలో విద్యా గణపతి నవరాత్రులు జరిపే సంప్రదాయం ఉంది. అందుకు కారణం ఆయన కోరిన విద్యలకు ఒజ్జ కాబట్టే. మనం వినాయక చవితి నాడు వినాయకుని ముందు పుస్తకాలు కూడా పెడతాము. అవి అలా పెట్టే కారణం సరస్వతీ పూజ కాదు. వినాయకుని పూజకే. సరిగా చదవకపోతే ఉపాధ్యాయులు గుంజిళ్ళు తీస్తాము, చెవులు పట్టుకొని గుంజిళ్ళు తీస్తే జ్ఞాపక శక్తి ఏర్పడుతుందని ఇటీవలే విదేశస్థులు గుర్తించారు. చైనాలో గుంజిళ్ళు తీయుటం నేర్పే కేంద్రం కూడా ఉంది. కాబట్టి ఆయన విద్యలిచ్చే ఒజ్జే.

**4. ప్రశ్న: వినాయకుని అష్టోత్తరములోగల ఈ "నామము" లకు అర్థమేమిటి? 1. సుప్రదీప... 2. పుష్కరోత్షిప్తవారిణ 3. అవరజజతే, 4. ఆక్రాన్తచిద చిత్రభ: తెలుపగలరు-**

***జవాబు:* 1. సుప్రదీపాయ నమ: =** బాగుగా ప్రకాశించువానికి నమస్కారము.

**2. పుష్కరోక్షిప్తవారిణే=** పుష్కరమంటే తుండము చివరి భాగం. దాని చేత ఎత్తబడిన నీరు కలవాడు. ఏనుగు తుండం చివరి భాగంలో నీరు ఎత్తి చిమ్ముతూ ఉంటుంది. ఆ లక్షణం.

**3. అపరజజితే=** తమ్ముని జయించినవాడు 'గణాధిపత్యం పొందే విషయంలో పందెమును నెగ్గి కుమారస్వామిని జయించాడు.

**4. ఆక్రాంత చిదచిత్రభవే=** అంతటా వ్యాపించి ఉన్న జ్ఞానా, జ్ఞానములకు కారణ భూతుడబిన వాడు.

**శ్రీఅనితాసాగర్‌చీల, హైదరాబాద్**

***5. ప్రశ్న: నా వయసు 64సం॥లు. మా చిన్నతనంలో సాయంత్రం అన్నంతింటామంటే అసురసంధ్యవేళ అన్నం తినొద్దు అనేది మా నానమ్మ. కొందరు డాక్టరు 6గంటలకే భోజనం చేయాలి అంటారు. జైనులు కూడా సూర్యాస్తమయంలోపే తింటారు. తినొచ్చా? తినకూడదా ?-తెలియజేయగలరు.***

***జవాబు:*** మీ నాయనమ్మగారు చెప్పినది ధర్మశాస్త్ర. సంధ్యా సమయంలో చదువు కోవటం, నిద్రపోవటం, భోజనం చేయ టం, మైథునము తగదని ధర్మశాస్త్రం. డాక్టర్లమాట 6గంటల లోపు తినమని తప్ప సంధ్యాస్తమయంలో తినమని కాదు. జైనులది సిద్ధాంతం. రాత్రి చీకటిలో కన్పడ ప్రాణహింస జరుగవచ్చు. కావున ఈలోగానే చేయాలని వారు కూడా సంధ్యాసమయంలో తినమలేదు.

సంపద ఉప్పువంటిది. ఎంత తాగితే అంత దప్పిక అవుతుంది.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పమిడిఘంటం బ్రాహ్మణ తేజమే!



సెప్టెంబర్ 1వతేదీన నియమితులైన 9మంది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులలో ప్రకాశంజిల్లా జె.పంగులూరు మండలం అలవలపాడు గ్రామమూలాలు ఉన్న పమిడిఘంటం నరసింహ (జెస్టిస్ పి.యస్.నరశింహ) ఒకరు.ఢిల్లీ న్యాయవర్గాల్లో మేధావిగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న జస్టిస్ పి.యస్.నరసింహకి కృషి,పట్టుదల, ఆయన్ను ఉన్నతి స్థితికి చేరుకొనేలా చేసింది.వీరు 2027 వరకు అక్టోబరు నుండి మే 2028 వరకు సుమారు 8నెలలపాటు దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాస్థానం ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించే గొప్ప అవకాశం దక్కనున్నది.



వీరి తండ్రి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసి,స్వర్గస్తులైన జస్టిస్ పమిడిఘంటం కోదండరామయ్య. వీరు న్యాయవర్గాల్లో మంచి పేరు ఉంది.కాగా ప్రకాశంజిల్లా అద్దంకి మండలం మోదేపల్లి గ్రామంలో జన్మించిన నరసింహ చదువంతా హైదరాబాద్‌లో సాగింది. బడీచౌడీలోని సెయింట్ ఇంథోని స్కూల్‌లోను,నిజాం కళాశాలలో విద్యాభ్యాసం చేసారు. న్యాశాస్త్రలో డిగ్రి చేయడానికి ఢిల్లీ చేరిన ఆయన పట్టభద్రులయ్యాక దేశరాజధానిలోనే ప్రాక్టీసు కొనసాగించారు.
1990 నుంచి సుప్రీంకోర్టులో ప్రాక్టీసు చేస్తున్నన్న నరసింహ 2014-2018 మధ్య నాలుగేళ్ళు అదనపు సొలిసిటర్ జనరల్‌గా ఉన్నారు. అయోద్యలో రామమందిరం అనుకూలంగా కేసు వాదించిన ప్యానెల్‌లో ఈయన ముఖ్యాతి ముఖ్యమైన వ్యక్తి. అలాగే 15సంవత్సరాలు లిటిగేషన్‌లో ఉన్న బి.సి.సి.ఐ కేసులో అమికస్ క్యూరీగా వ్యవహరించి,145 గంటలపాటు చర్చించి,అందర్నీ ఒప్పించి దాని పరిపాలనకు సంబంధించిన సమస్యలను సామరస్యంగా పరిష్కరించడంతో ఆయనకెంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టింది. ఇవాళ క్రికెట్‌ని శాసిస్తున్న బి.సి.సి.ఐ ఇంత బలంగా ఉండడానికి కారణం ఆయనేనంటే అతిశయోక్తి కాదు.

సుప్రీంకోర్టు న్యాయవాదిగా నరసింహ అనేక పర్యావరణ,అటవీ చట్టాలకు సంబంధించి పలు కేసులు కూడా వాదించారు.పర్యావరణం,అటవీ బెంచ్‌కు అమికస్‌క్యూరీగా 3సంవత్సరాలు ఉన్నంతకాలం ముఖ్యమైన పర్యావరణ, అటవీచట్టాలు,గిరిజన హక్కుల రూపకల్పనలో నరసింహ ఎంతగానో తోడ్పడ్డారు. అలాగే... తమిళనాడు సాంప్రదాయ క్రీడ అయిన జల్లికట్టు కేసులో కూడా అడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా కేంద్రప్రభుత్వం తరుపున ఆయన కీలక వాదనలు వినిపించారు.

అలవలపాడు గ్రామానికి చెందిన వీరి పూర్వీకులు శ్రీరామభక్తులు. నరసింహ తాతగారికి అద్దంకి మండలం మోదేపల్లిలో కూడా కొంత భూమి ఉండడ్డంట ఆగ్రామంలో తాతగారి సోదరులు (పెద్ద తాత) శ్రీరామభక్త పమిడిఘంటం వెంకట రమణ దాసు భద్రాచలంలో అంబా అన్నదాన సత్రం (అలవలపాటి వారి సత్రం)ను నెలకొల్పి భద్రాచలం వచ్చే భక్తులకు విశిష్ట సేవలందించారు. ఇటీవల దీనిని దేవస్థానం వారు పునర్నిర్మించారు. ఈ సత్రానికి భక్తులు కొన్ని వందలెకరాల భూములు విరాళంగా ఇచ్చారు. ఇటీవల వరకు నరసింహ తండ్రి మాజీ హైకోర్టు జడ్జీ పమిడిఘంట& కోదండరామయ్య ఈ సత్ర ట్రస్టీగా సత్రం వ్యవహారాలు చూసేవారు. భక్తులకు మెరుగైన సేవలందించేందుకు ఈ సత్రాన్ని శ్రీశ్రీశ్రీభారతీ తీర్థ మహాస్వామి వారి పీఠానికి అప్పగించబడినందున,పీఠంవారే ఈ సత్ర నిర్వహణ జరుగుతున్నది.

నరసింహకు ఇద్దరు అక్కయ్యలు,ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. అందరూ విద్యాధికులే. నరసింహ పెద్దన్నయ్య శ్రీరఘురామ్ సీనియర్ న్యాయవాది,మరో అన్నయ్య విశ్వనాథ కాశీ విశ్వనాథ సాఫ్ట్‌వేర్ కంపెనీ నిర్వహిస్తున్నారు.ఒక అక్కయ్య తత్వశాస్త్రంలో ప్రొఫెసర్ కాగా, రెండో అక్కయ్య కెనడాలో చాలాకాలంపాటు లైఫ్‌స్కిల్స్ కౌన్సిలర్‌గాపనిచేసి బెంగుళూరులో స్థిరపడ్డారు.ఆయన బావలూ శాస్త్రవేత్తలే.

సీ.జేఐ జస్టిస్ ఎన్వీ రమణ తర్వాత ఆ బాధ్యతలు నిర్వహించే తెలుగువాడు నరసింహే అవుతారు.

ధారావాహికం

# ఆంధ్రప్రదేశ్‌లో వివిధ దేవాలయాల్లోని విశిష్టతలు

నీళ్ళలో మునిగిఉన్న వినాయకుడు గల ఏకైకాలయం నీళ్ళ వినాయకుడు – **కాణిపాకం, చిత్తూరు జిల్లా.**
వినాయకుని విగ్రహం నిలుపబడి ద్వార పాలకునిగ ఉన్న ఆలయం వేదనారాయణస్వామి – **నాగలాపురం, చిత్తూరుజిల్లా.**
ఆంధ్రప్రదేశ్‌లో ఒకే చోట నున్న సరస్వతీ ఆలయం జ్ఞానసరస్వతీ దేవి – **బాసర, ఆదిలాబాద్ జిల్లా.**
మంజీరానది గోదావరిలో కలిసే సంగమ స్థాన సమీపమున నున్నది. దేవాలయం దగ్గరలో ఉన్న బండలపై చెవి మోపితే వేదఘోష వినిపిస్తుంది. కొండరాళ్ళ గుట్టను చదువుల బండ అందురు. బాసర ఆలయమునకు పై అంతస్తున కాళీమాత క్రింది అంతస్తున మహాలక్ష్మి వెలసియున్నారు. ఆలయము వెలుపల వ్యాసమహర్షి ఆలయమున్నది.
**"భూషణ వికాస శ్రీధర్మపురనివాస, దుష్ట సంహార నరసింహ దురిత దూర"** అను పాదంతంతో నృసింహ శతకము వ్రాయుటకు ప్రోత్సహించిన స్వామివారు. నరసింహస్వామి (ఉగ్రమూర్తి)–**ధర్మపురి, కరీంనగర్ జిల్లా, జగిత్యాల తాలూకా.** ఇక్కడ స్వామివారిని శ్రీలక్ష్మీ నారసింహ స్వామియని పిలుతురు. ఉగ్రరూపమైనందున ఎల్లప్పుడు ముఖానికి చందనం పూసి ఉంటుంది. పాత నరసింహ స్వామివారికి, కొత్త నరసింహ స్వామివారికి రెండు వేర్వేరు ఆలయములున్నవి.
ఒకే పానమట్టముపై రెండు శివలింగములు. కాళేశ్వరుడు, సదాపూర్ణ అమ్మవారు, ముక్తేశ్వరుడు, పార్వతీదేవి, గోదావరి నదీ తీరం. – **కాళేశ్వరం, కరీంనగర్ జిల్లా, 15 కి.మీ. మహాదేవపురం.**
**తూర్పుగోదావరి జిల్లాలో** ఒకే పానమట్టం పై శివలింగము, అమ్మవారు. కొప్పేశ్వర స్వామి, ఉమాదేవి. – పలివెల, **తూర్పుగోదావరి జిల్లా,** 2 కి.మీ.కొత్తపేట, రావులపాలెం నుండి బస్సు. దేశం మొత్తములో ప్రత్యేకత. ఉమాసమేత కొప్పేశ్వర స్వామి వారి ఆలయమని పిలుతురు.
**కృష్ణాజిల్లాలో ఒక పీఠముపై శివలింగము,** పార్వతి అమ్మవారు గల ఆలయం, జలధీశ్వర స్వామి, జలధీశ్వరి. – ఘంటసాల ,కృష్ణాజిల్లా 8 కి.మీ. చల్లపల్లి. లింగానికి అభిషేక జలము లేదు. (జలాభిషేకము లేదు), లింగము విభూతి పూతతో తెలుపుగా నున్నది. ప్రక్కనే సుబ్రహ్మణ్యేశ్వరుడు గలడు. దగ్గరలో వేణుగోపాల స్వామి వారి ఆలయం.
కోడిపుంజు ఆకారములో నున్న శివలింగము గల ఆలయము. కుక్కుటేశ్వర స్వామి, రాజ్యలక్ష్మి (రాజరాజేశ్వరి దేవి), పిఠాపురము, **తూర్పుగోదావరి జిల్లా. కాకినాడకు, సామర్లకోటకు దగ్గరలో.**
లింగము పెరుగుతూ ఉంటే మంత్రశక్తితో శీలను బిగించిన ఆలయం. అమరలింగేశ్వరుడు (అమరేశ్వరుడు), పంచఆరామములలో ఒకటి అమరేశ్వరి. **అమరావతి, గుంటూరుజిల్లా. 40 కి.మీ. గుంటూరు కృష్ణానదీ తీరము.** లింగము శిరోభాగమున శీలను బిగించిన గుర్తుగా రక్తపు మరకలు కనిపించును. లింగము చాలా ఎత్తైనది. పై అంతస్తు నుండి శిఖర దర్శనము.
1.మతిస్థిమితము లేనివారిని ఆదుకునే అమ్మవారు. 2.మూగవారిని పలికించి కుంటివారిని నడిపించు అమ్మవారు. కామాక్షితాయి మల్లికార్జునస్వామి, పెన్నానదీ తీరము, **జొన్నవాడ, నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం తాలూకా,** 40 కి.మీ. నెల్లూరు. పెన్నానదికి ఈవలి ఒడ్డున అమ్మవారు, ఆవలి ఒడ్డున ఉగ్రనరసింహస్వామి వారి ఆలయం గలదు. అమ్మవారు సాలికులజ. తిక్కన ఇచ్చట యజ్ఞం చేసి సోమయాజిగా మారి మహాభారత రచనకు ఉపక్రమించారట. ప్రతి అమావాస్యకు, పౌర్ణమికి భక్తుల సంఖ్య అధికము. అమ్మవారి పూజతోపాటు, నదికావలనున్న స్వామివారి దర్శనము కూడా చేస్తారు. అమ్మవారి వెనుక భాగం అనగా వీపు, వెన్నుపూస, పిరుదులునకు పూజ జరుగు ఆలయం. త్రిపురసుందరీదేవి. త్రిపురాంతకం, ప్రకాశంజిల్లా, 46 కి.మీ. వినుకొండ. అమ్మవారి అసలు విగ్రహం వెనుకభాగం కనిపించకుండా ముఖభాగము ఎదురుగానున్న వేరొక విగ్రహాన్ని ఉంచి, పూజ జరుపుతారు. పూజారి చేతిలో నున్న దీపకాంతితో అసలు విగ్రహానికి, ముందు ఉంచిన విగ్రహానికి మధ్య సందులో చూచిన అమ్మవారి మూలవిరాట్ కనిపిస్తుంది. అమ్మవారి విగ్రహానికి వస్త్రధారణ కనిపించదు. శ్రీ శంకరాచార్యుల వారిచే ఈ దేవాలయములో శ్రీచక్రము స్థాపించబడి, పూజలందుకొనుచున్నది. రాతిపై చెక్కబడిన శ్రీ చక్రము. మూలవిరాట్‌కు సుమారు 3 గజముల ముందు భాగమున, ఎత్తు ప్రదేశమున ప్రతిష్ఠించబడి ఉన్నది. అమ్మవారి విగ్రహం వర్షాకాలములో నీటిలో పూర్తిగా మునిగిపోయి వుంటుంది. గర్భగుడి చాల క్రిందుగా ఉంటుంది. మెట్లపైనుండి దిగివెళ్ళవలయును. ఆలయము సరస్సు ఒడ్డున నిర్మించబడి యున్నది. సరస్సు నీరు నిండిన, గర్భగుడిలోనికి నీరు ప్రవేశించును. అప్పుడు పైభాగమున స్థాపించబడిన రాతి శ్రీచక్రమునకు పూజ. సరస్సునకు ముందు భాగమున 9 కదంబ వృక్షములు కలవు. **ప్రకాశంజిల్లా,త్రిపురాంతక క్షేత్రం.**

*మిగతా వచ్చేనెలలో....*

మన పనిని మనమే చేసుకునేముందు మనలోని గర్వాన్ని తొలగించుకోవాలి.

## నందనమరెళ్ళలోని శ్రీబాలార్క కోటేశ్వరీ సహిత బాల కోటీశ్వర ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



కనిగిరి: ప్రకాశంజిల్లా కనిగిరి మండలం నందనమారెళ్ళలో వేంచేసిన శ్రీబాఆర్కకోటేశ్వరీ సహిత బాలకోటేశ్వర స్వామి దేవస్ధానంలో అక్టోబరు 7వతేదీ 15వతేదీ వరకు దేవీశరన్నవరాత్ర మహెూత్సవాలు జరుగనున్నాయి. చతుర్వేద పారాయణ పంచదశ శ్రీరుద్ర శతచండీ యాగ మహెూత్సవాలు తిరుమల తిరుపతి దేవస్ధాన చతేర్వేద పండితులచే (నిరాహార) జరుగును. **వివరాలకు:** వినుపాముల రామకృష్ణశర్మ, సెల్:9010196 470ను సంప్రదించవచ్చు.

## అంతర్జాతీయ నిధిగా భగవద్గీత!



● ఐక్యరాజ్య సమితికి బ్రెజిల్‌కు చెందిన గ్లోరియా సూచన ● భారత్‌లో సంస్కృతంపై ప్రత్యేక అధ్యయనం ● 2020లో పద్మశ్రీ బిరుదుతో సత్కారం ● గణిత సూత్రాలూ సంస్కృతం నుంచేనని ఉద్ఘాటన

## ఇందులో నిజమెంతో . . .



దేవాదాయ శాఖ రద్దుకు పార్లమెంట్ లో ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టిన MP సత్యపాల్

రాష్ట్ర ప్రభుత్వాల పెత్తనం నుండి హిందూ దేవాలయాలను విడిపించే బిల్లును పార్లమెంటులో బిజెపి ప్రవేశపెట్టింది ..... బిజెపి MP సత్యపాల్ సింగ్, ఈ బిల్లును లోక్ సభలో శుక్రవారం ప్రవేశపెట్టారు ..... ఈ బిల్లు ద్వారా హిందూ దేవాలయాలపై రాష్ట్ర ప్రభుత్వ అధికారాలు తొలగిపోవడమే కాకుండా, దేవాలయాలను స్వతంత్ర్యంగా ఉండగలుగుతాయ్

## తొలితరం ఫోటోగ్రాఫర్ రిటైర్డ్ హెచ్.యం.ధూళిపాళ మృతి



ధూళిపాళ్ల సత్య నారాయణ (ఫైల్)

గుంటూరు: గణపవరం గ్రామానికి యెందిన తొలితరం ఫోటోగ్రాఫర్, రిటైర్డ్ ప్రధానోపాధాయులు ధూళిపాళ సత్యనారాయణ(80) ఆగష్టు 22వతేదీన గుండెపోటుతో మృతి చెందారు. 1950నుండి ఫోటోగ్రాఫర్‌గా పనిచేశారు. ఆతర్వాత టీచర్‌గా ఉద్యోగిగా మన్ననలను పొంది ప్రధానోపాధ్యాయులయ్యారు. వీరికి కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.



హైదరాబాద్‌కు చెందిన బ్రాహ్మణ సంక్షేమ వేదిక ప్రధాన కార్యదర్శి బాలశ్రీనివాస్ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును ఇటీవల కలిసిన దృశ్యం

## గిద్దలూరు వారణాశి శ్రీనివాసశర్మ మృతి



గిద్దలూరు బ్రాహ్మణ సేవా సంఘు కార్యదర్శి, వారణాశి శ్రీనివాసశర్మ(77) ఆగష్టు 26వతేదీన అనారోగ్యంతో మరణించారు. జిల్లా సంఘం శ్రద్ధాంజలి ఘటించింది.

## ఆదర్శ నాయకుడు

- అనుచరుల విజయాలను గుర్తించి, మనస్ఫూర్తిగా ఆనందించ గల వారే నిజమైన నాయకులు కాగలరు.
- నాయకునికి మూడు లక్షణాలు ఉండాలి:
  ఆశావాదం: ఇతరుల కన్నా ఎక్కువగా చూడగలగాలి.
  ముందుచూపు: ఇతరుల కన్నా ముందే చూడగలగాలి.
  దూరాలోచన: ఇతరుల కన్నా దూరం చూడగలగాలి..
- ఓ మంచి నాయకుడు, ఓటమి కలిగినప్పుడు తన వంతు కన్నా ఎక్కువ బాధ్యతనే తీసుకుంటాడు, విజయం ప్రాప్తించినప్పుడు మాత్రం, ఆ కీర్తిలో తన వంతు కన్నా కాస్తంత తక్కువగా తీసుకుంటాడు. అంతా తానే చేయాలని, పేరంతా తనకే రావాలని తపించే వారు ఎన్నటికీ గొప్ప నాయకులు కాలేరు
- మొదటగా ఆజ్ఞల్ని పాలించడం ఎలాగో మనం నేర్చుకుంటే, తరువాత వివేకంతో ఇతరుల్ని ఆజ్ఞాపించడం ఎలాగో మనకు తెలుస్తుంది. సేవకుడై బాధ్యత వహించే వాడికే, నాయకుడయ్యే యోగ్యత లభిస్తుంది అని స్వామి వివేకానంద చెబుతారు.




## వికాస మంత్రాలు



నాయకుల్ని తీర్చిదిద్దే వాడే నిజమైన నాయకుడు, కానీ బానిసల్ని తయారు చేయాలనుకొనే వాడు కాదు!

# గోమూత్రం - ఆరోగ్యానికి అమృతం



* ఎలర్జీలు, దురద, దద్దుర్లు, పాదాల పగుళ్ళు తగ్గాలంటే గోమూత్రంలో 'అంబా పసుపు' అనే ఔషదం మొక్క ఆకుల పొడిని కలిపి తాగితే సరి.
* ఇటుకముక్కను కాల్చి, దానిమీద గోమూత్రం పోసి, రాయి గోరువెచ్చగా ఉన్నప్పుడు ఆ ఇటుకముక్కను బట్టలో చుట్టి కాలేయానికి కాపడం పెడితే వాపు తగ్గిపోయి, ఉపశమనం కలుగుతుంది.
* ప్రసవమైన తర్వాత బాలింతజబ్బులు, జ్వరం, వాతరోగాల నిరోధానికి గోమూత్రం ఇవ్వటం మంచిది.
* గోమూత్రం తాగటం ఇష్టపడనివారు గోమూత్రంలో పసుపును కలిపి, కాచి, ఆ నీరంతా ఆవిరి అయ్యాక, మిగిలిన చూర్ణాన్ని ఔషదంలా తీసుకోవచ్చు.
* బలహీనంగా ఉండే పిల్లలకు శారీరకంగా ఎదుగుదల వయస్సుకు తగ్గట్లు లేకుంటే, గోమూత్రాన్ని బట్టలో వడపోసి, అందులో చిటకెడు పసుపు కలిపి తాగించాలి. ఇలా కొన్ని రోజులు క్రమం తప్పకుండా చేస్తుంటే పిల్లల శారీరక ఎదుగుదల, ఆరోగ్యం బాగుంటాయి.
* గోమూత్రాన్ని నీటిలో కలిపి, ఆ నీటితో స్నానం చేస్తే చర్మ వ్యాధులు దరిచేరవు.
* గోమూత్రంలో పాతబెల్లాన్ని కలిపి, ఆ నీటిని తాగితే, చర్మవ్యాధులు మటుమాయమౌతాయి.
* చెవిపోటు నివారణకు గోమూత్రాన్ని వెచ్చచేసి, రెండు, మూడు చుక్కలు చెవిలో వేస్తే నొప్పి తగ్గుతుంది.
* కామర్లవ్యాధి నివారణకు గోమూత్ర సేవనం సత్వర సత్ఫలప్రదం.
* ఉమ్మెత్త ఆకులను గోమూత్రంలో నూరి, ఆ ముద్దను ఉడకబెట్టి, చల్లారిన ఆ లేహ్యాన్ని తామరసోకిన చర్మం మీద రాసినట్లయితే, ఆవ్యాధి పాదవకుండా తగ్గటం ఖాయం.
* చర్మానికి దురదలు ఏర్పడి, గోకుతుంటే పొట్టులా చర్మం రాలి పోతుంటే గోమూత్రాన్ని చర్మానికి రాసి, బాగా మర్ధనచేసి, ఆ తర్వాత స్నానం చేయాలి. ఈ విధంగా 10 నుండి 15 రోజులు చేస్తే దురద నుండి విముక్తి కలుగుతుంది.
* రక్తక్షీణతతో బాధపడేవారు నెలరోజులపాటు ప్రతిరోజూ నిద్రలేవగానే ఉదయం పరగడుపున వడకట్టిన గోమూత్రాన్ని తాగి నట్లయితే రక్తలేమి తొలగిపోయి రక్తవృద్ధి కలుగుతుంది. బోదకాలు వాపు వల్ల ఏర్పడే జ్వరం బాధతో పాటు వాపు కూడా క్రమేపి కొంత తగ్గుతుంది.
* గోమూత్రం జలుబు, దగ్గు, ఆయాసాన్ని తగ్గిస్తుంది. పేరుకున్న కఫాన్ని తొలగిస్తుంది.
* శరీరంలో ఏర్పడే వాపులు, కముకు దెబ్బల బాధ తగ్గాలంటే గోమూత్రంలో పాలను కలిపి సేవించాలి.
* అరుచి తొలగాలంటే గోమూత్రంలో పంచదార కలిపి త్రాగాలి. నోటిహితవు కలుగుతుంది. కళ్ళ దురద, కంటిఎరుపు, కళ్ళ మంటలు తగ్గుతాయి.
* గోమూత్రాన్ని ఆముదం కలిపి ఔషదంలా పుచ్చుకుంటే వాతాన్ని అరికట్టి, వాతరోగాలను రాకుండా నివారిస్తుంది.
* గజ్జి, చిడుము, చెమట పొక్కుల్లాంటివి ఏర్పడినప్పుడు, వాటి నివారణకు నిమ్మ ఆకులను గోమూత్రంలో కలిపి లేహ్యంగా చేసి, చర్మంమీద ఆరారగా రాస్తుండాలి.




# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

*గత సంచిక తరువాయి...*

**279.**<u>గ్రహధాన్యములు - దానములు:</u>

1.రవి - గోధుమలు - ఆదివారం - బంగారం - కెంపు

2.చంద్రుడు - బియ్యం - సోమవారం - వెండి - ముత్యము

3.కుజుడు - కందులు - మంగళవారం - రాగి - పగడము

4.బుధుడు - పెసలు - బుధవారం - ఇత్తడి - మరకతము

5.బృహస్పతి - శనగలు - గరువారం - వెండి - పుష్యరాగం

6.శుక్రుడు - అలచందలు - శుక్రవారం - మంచి గంధం - వజ్రం/గోమేధికము

7.శని - నువ్వులు - శనివారం - ఇనుము - నీలం

8.రాహువు - మినుములు - ఆదివారం - ఇనుము - గోమేధికము

9.కేతువు - ఉలవలు - సోమవారం - వెండి - వైఢూర్యం.

**280.<u>సౌమ్యగ్రహాలు:</u> బుధుడు, గురువు,శుక్రుడు,పూర్ణ చంద్రుడు**

<u>క్రూరులు:</u> రవి, కుజుడు, శని ,రాహువు, కేతువు, క్షీణచంద్రుడు

**281.<u>నాడీలక్షణము:</u> <u>సూర్యనాడి :</u>** నాసికకుడి ప్రక్క - యుద్ధము, వ్యాపారం, మైథునం (సంయోగము), రాజభయం, మంగళస్నానం, భోజనభోగకాలం, పరాజయం, మన:పీడలకు శుభం.

<u>చంద్రనాడి:</u> <u>నాసిక ఎడమ ప్రక్క:</u> భూషణ ధారణ, వ్యవసాయం, వివాహం, గృహనిర్మాణం, స్త్రీలతో మెలగుటకు, నూతన వస్త్రాలంకరణ, సమస్తశుభములకు మంచిది.

**282.<u>గ్రహగుణములు :</u>** సత్వగుణము - రవి, చంద్ర, గురువులు
రజోగుణములు - బుధుడు, శుక్రుడు
తమోగుణము - కుజ, శని, రాహు, కేతువులు.

**283.<u>సంఖ్యాధారిత వారములు:</u>** <u>1,4</u>- ఆదివారం, <u>2,7</u>-సోమవారం, <u>9</u>-మంగళవారం, <u>5</u>-బుధవారం, <u>3</u>-గురువారం, <u>6</u>-శుక్రవారం, <u>8</u>-శనివారం.

284.

| గ్రహము | ఉచ్ఛ | నీచ | మూలత్రికోణం | స్వక్షేత్రం | రాశ్యధిపతి |
|---|---|---|---|---|---|
| రవి | మేషం | తుల | సింహం | సింహం | సింహం |
| చంద్రుడు | వృషభం | వృశ్చికం | వృషభం | కర్కటకం | కర్కటకం |
| కుజుడు | మకరం | కర్కటకం | మేషం | మేషం,వృశ్చికం | మేషం,వృశ్చికం |
| బుధుడు | కన్య | మీనం | కన్య | కన్య,మిథునం | కన్య,మిథునం |
| గురువు | కర్కటకం | మకరం | ధనుస్సు | ధనుస్సు,మీనం | ధనుస్సు,మీనం |
| శుక్రుడు | మీనం | కన్య | తుల | వృషభం,తుల | వృషభం,తుల |
| శని | తుల | మేషం | కుంభం | మకరం,కుంభం | మకరం,కుంభం |
| రాహువు | వృషభం | వృశ్చికం | సింహం | కన్య | |
| కేతువు | వృశ్చికం | వృషభం | కుంభం | మీనం | |

**285.**సోమ, మంగళవారములందు పెండ్లి చూపులు, నిశ్చయతాంబూలములు పనికిరావు.

**286.**బ్రాహ్మణులకు గ్రహమైత్రి, శూద్రులకు యోనిపొంతనము, క్షత్రియులకు గణకూటము, వైశ్యులకు రాశికూటములను వివాహాది విషయంలో చూడాలి.

*మిగతా వచ్చే సంచికలో .....*

మాతృదేవతని ఆరాధింపని మానవుడెన్నడును ఉన్నతి పొందడు.

# శ్రాద్ధమహిమ

-మూర్తి వెంకటరామశర్మ

**పి**తృదేవతల అనుగ్రహము అమోఘము. దాని మహిమ వర్ణింప శక్యము గాదు. మార్కండేయ పురాణము నందునూ, గరుడ పురాణమునందునూగల, శ్రాద్ధములందు, పఠించుచున్న సప్త ఋషి పుత్రుల కథ తెలుసుకొన తగియున్నది,

పూర్వయుగమునందు భరద్వాజ మహర్షి కుమారులు ఏడుగురు ఒక గురుకులమందు అధ్యయనము చేయుచూ ఒకరోజు గురువుగారి హోమధేనువును మేపుటకు అరణ్యమునకు వెళ్ళిరి. మధ్యాహ్న సమయమగు సరికి వారికి ఆరోజు పితృశ్రాద్ధము చేయవలసిన సంగతి జ్ఞప్తికి వచ్చి, మరల గ్రామమున కరిగి శ్రాద్ధము చేయుటకు అపరాహ్ణకాలము అతిక్రమించునని భయముతో, లేడి, కుందేలు మొదలగు జంతువులను పట్టి ఆమాంసముతో పితృదేవతలకు శ్రాద్ధము జరుపవలెనని వెదుకగా, అట్టి యోగ్యమైన జంతువు ఒక్కటియూకానరాక చిట్టచివరకు గురువగారి హోమధేనువునే వధించి, ఆ మాంసంతో పితృశ్రాద్ధమును సమంత్రకముగా శ్రద్ధతో ఆచరించి సాయంత్రమునకు గురువు గారింటికి చేరిరి – (పూర్వయుగములందు శ్రాద్ధములలో మాంసవినియోగము నిషేధము కాదు – కలిగియుగమందు నిషేధమే)

హోమధేనువు లేకుండా వచ్చిన శిష్యులను ధేవువు ఏది? అని ప్రశ్నించిన గురువర్యునితో ఆవును పెద్దపులి భక్షించినది అని అబద్ధము చెప్పిరి. కాని వారు పశ్చాత్తాప హృదయముతో నుండుట గమనించిన ఆమహర్షి తన యోగ దృష్టితో జరిగిన విషయమును గుర్తించి తుచ్ఛులారా! నా ధేనువును వధించి గోహత్యాపాతకమును అర్జించుటయేగాక నాకు కల్లలు చెప్పినమీరు ఛండాలులగుదురు గాక! యని శపించెను. అప్పుడువారు గురుపాదములపై బడి తాము బుద్ధి పూర్వకముగా చేసిన తప్పుగాదనియూ పితృశ్రాద్ధము నతిక్రించకుండుటకు ఈ రీతిగా చేవేసితిమని క్షమింపని వేడగా, మీరు పితృదేవతలను ప్రార్థించుడు. వారు మీకు శాపాంతమునునుగ్రమించెదరు అని చెప్పగా వారు పితృదేవతలను ప్రార్థించిరి. **"పితరో సమస్యా:"** అనెడి వేద ప్రమాణముచే వారి పితరులు అనుగ్రమించి మీరు నాలుగు జన్మలలో గురుశాపమునుండి విముక్తులు కాగలరని శాపాంతమును తెలిపిరి.

శ్లో॥ *సప్తవ్యాధా ధశార్ణేషు మృగా: కాలాంజనే గిరౌ।*
*చక్రవాకా శ్శరద్వీపే హంసాస్సరసి మానసే॥*

శ్లో॥ *యే స్మ జాతా: కురుక్షేత్రే బ్రాహ్మణా వేదసారగా:।*
*ప్రస్థితా దీర్ఘ మధ్వానం యూయం తేభ్యోవసీదత॥*

మొదటి జన్మలో ఈ ఏడుగురు దశార్ణ దేశమున బోయవారై పుట్టినప్పటికీ పితృదేవతానుగ్రహమువలన పూర్వజన్మ జ్ఞానము కలిగి, మృగాదులను హింసిపక, శుష్కపర్ణ, ఫలాదులతో, భగవదారాదనముతో జీవితము పరిపూర్తి చేసిరి. 2వ జన్మలో కాలాంజనగిరి యందు లేళ్ళుగా పుట్టి పూర్వజన్మ స్మృతితో తపస్సుతో జన్మపూర్తి గావించిరి. 3వ జన్మలో శరద్వీపమున చక్రవాక పక్షులై తపస్సుతో జన్మ పూర్తి చేసుకొనిరి. 4వ జన్మలో వీరు మానస సరోవరమందు హంస జన్మతో తపస్సు చేసుకొనుచుండగా ఆ ప్రాంత మహారాజు అంత: పుర కాంతలతో జల విహారార్థమై వచ్చి జలక్రీడలు సలుపు చుండగా ఈ ఏడుగురి సోదరులలో ఒకడు జీవితమనగా ఇట్టి భోగములతో సౌఖ్యములతో జీవించుట గదా! అని భోగవాంఛలను కోరుకొనగా ఇంకొక సోదరుదు నిజము పల్కితివి అని వంత పాడెను. అప్పుడు మిగిలిన ఐదుగురు సోదరులు మనము ఈ జన్మతో శాపాంతమును బొందుచుండగా మీకు ఇట్టి దుర్బుద్ధులేల పుట్టెను అని మందలించిరి. ఇక గురుశాపము అంతరించి ఈ ఏడుగురుకు మానవజన్మ కలిగెను. భోగభాగ్యముల నాశించిన సోదర ద్వయములో మొదటివాడు కురుక్షేత్ర మహారాజు పుత్రునిగాను వంత పాడిన సోదరుడు మంత్రికుమారునిగాను జన్మించి, పూర్వజన్మ జ్ఞాన హీనులైరి. మిగిలిన ఐదుగురు కురుక్షేత్రములో వేద పండితుడైన బ్రాహ్మణుని ఇంట జన్మించి ఉపనయనాది సంస్కారానంతరము తండ్రీ! మాకు అనుజ్ఞ ఇచ్చుడు మేము తపస్సుకై అరణ్యములను పోవుదము! అని అడుగగా వృద్ధులైన తల్లిదండ్రులు ఈ స్థితిలో ఉన్న మమ్ము వదలి మీరు వెళ్ళుట ధర్మము గాదు – మమ్ము మీరు కడతేర్చవలసియున్నది. ఈ చిన్న వయస్సులో మీకు తపస్సు పాడిగాదు అని వారించగా,మేము శాపవసమున తపోబలమును కోల్పోయితిమి. అది మరల సంపాదించవలసి యున్నది. మీకు శేష జీవితమునకు ఎట్టి ఇబ్బంది లేకుండా మేము ఉపాయము చెప్పెదము అటుల చేసిన మీకు సకల సౌకర్యములు కలుగగలవు అని వారిని సమ్మతింపచేసి

**శ్లో॥ సప్తవ్యాధా..... అవసీదత॥**

అనెడి శ్లోకములను పత్రముపై వ్రాసి ఈ పత్రమును రాజకుమారునకు చూపించుడు – వారు మీకు సకలోపచారములు కల్పింతురని చెప్పి, నమస్కరించి వారు అరన్యములకేగిరి.

ఇక ఈ వృద్ధ బ్రాహ్మణుడు రాజసందర్శణము కష్టతరము గదా! ఎటుల దర్శింతునోయని చింతాక్రాంతుడై రాజవీధిన వెళ్ళుచుండగా మంత్రి కుమార సహితుడైన యువరాజు రాజవీధిలో రధారూఢుడై వెళ్ళుటగమనించి ఈ బ్రాహ్మణుడు రక్షింపుడు, రక్షింపుడని బిగ్గరగా కేకలిడెను. ఆశ్చర్యముతో యువరాజు ఆ బ్రాహ్మణుని పిలిచి ఏమిటని ప్రశ్నింప తన చేతి యందున్న తన పుత్రులిచ్చిన పత్రమును యువరాజుకివ్వగా అప్పుడు యువరాజుకు, మంత్రికుమారునికి పూర్వజన్మస్మృతి కలిగినది. ఆ పత్రమునందున్న విషయము, మేమైదుగురము కురుక్షేత్రములో బ్రాహ్మణుని ఇంట జన్మించి తపోనిమిత్తము అరణ్యములకేగుచుంటిమి. మీరు గూడా మాతో వచ్చి కలవ వలసినది. అని వెంటనే రాజు, మంత్రికుమారులు ఆరధమునందే బ్రాహ్మణుని ఎక్కించు కొని అంత:పురమునకు వచ్చి రాజ్యభారమును సోదరుల కప్పగించి ఈబ్రాహ్మణ దంపతులను సకల సౌఖ్యములతో ఆదరింపుడని ఆజ్ఞాపిం వల్కల ధారులై వారిరువురూ అరణ్యములకేగి సోదరులతో కలసి బ్రహ్మజ్ఞానులైరి. కావున పితృదేవతా . ... .... .

మిగతా ప్రక్కపేజీలో . . .

26వ పేజీ తరువాయి . . . ..

అనుగ్రహము అసామాన్యమని తెలియుచున్నది.

**శ్రాద్ధవిహితములు – త్యాగములు – ధర్మములు:** శుచిత్వము గలిగిన, మంత్రవేత్తలైన యోగ్యులైన బ్రాహ్మణులను ఆబ్దికాదులయందు భోక్తలు గా నియంత్రింవలెను మేనల్లుళ్ళు, భావమరుదులు ఇటువంటి యోని సంబంధీకులుగానీ మంత్ర సంబం ధీకులుగానీ, (శిష్యులు) భోక్తలకు పనికిరారు. మరియు సగోత్రీకులను కూడా భోక్తగా నియమిం చరాదు. అభావ పక్షములో విశ్వేదేవస్థాన మందు నియమింప వచ్చును. నిత్య శ్రాద్ధమందునూ, గయా శ్రాద్ధ మందునూ,సోదకుంభ శ్రాద్ధములం దునూ, సగోత్రుని నియమించ వచ్చునని బృహస్పతి వాక్యము. భార్య రజస్వల అయిన కాలములోనూ, ఆరవ మాసమునిండిన గర్భవతి భర్తయూ, శ్రాద్ధ భోకతలుగా ఉండుటకు అర్హులుగారు. సాధారణముగా బ్రాహ్మణ శోధన చేయకూడదు. విశేష ధర్మమేమనగా పితృకర్మలందు బ్రాహ్మణులను పరిశీలించి, యోగ్యులనే నియమించుకొన వలెను. తీర్థ క్షేత్రముల యందు చేయు శ్రాద్ధములందు తీర్థవాసులను నియమిం చవలెను. వారిని శోధించ నక్కర లేదని స్కాందపురాణవచనము. భోక్తలను నియత్రించు నప్పుడుబ్రాహ్మణున కుడిపాదమును స్పృశించి నియంత్రించవలెను. క్షత్రియులు ఎడమపాదమును స్పృశించియూ, వైశ్యులు, రెండుపాద ములు పట్టుకొనియూ, శూద్రులు ప్రార్థనపూర్వ కముగాను, బ్రాహ్మణులను నియంత్రించుకోవలెను. విశ్వేదేవులు లేకుండా శ్రాద్ధము జరిపినచో, పిశాచ,రాక్షస, యక్ష,భూతములూ శ్రాద్ధమును నష్టపరుచుదురు. కావుననే విశ్వేదేవతలను పూజించుట శ్రాద్ధములందు విధించబడినది.

**కర్తృ నియమములు:**శ్రాద్ధకర్త తద్దినము రోజుననూ, పూర్వాపర దినములం దునూ పరాన్నమును స్వీకరింపరాదు. స్వీరించినచో పిత్ర ఘాతకుడగు ను. శ్రాద్ధదినమున కర్త, దంత ధావనము, (కాష్టాదులతో) తాంబూల చర్వణము, క్షౌరము, అభ్యంగనము, స్త్రీ సాంగత్యము, ఔషధసేవనము, అల్పాహారము చేయుట పరాన్నము, అని ఈ ఎనిమిది పనులు చేయరాదు. శ్రాద్ధ దినమున ఘంటానాదము చేయుట, రుద్రాక్ష ధారణ పనికిరాదు, మరియు కర్తగానీ. భోక్తగాని, ఒక్క వస్త్రముతో ఉండరాదు. విడిగా విధిగా ఉత్తరీయమును ధరించవలెను. మరియూ శ్రాద్ధమునకు ముందుగా,దానములు చేయుట,అధ్యయమును చేయుట విశేష దేవతారాధనలు, జపములు, హోమములు వ్రతాను ష్టానములు, భిక్షువులకు ఆహారమిచ్చుట మొదలగునవి పనికిరావు. మరియూ, మరణవార్త విన్ననూ, పుత్రజననమైనప్పుడు సంక్రమణ ముల యందు నూ, శ్రాద్ధ దినములదదునూ, పర్వదినములందునూ (గ్రహణాదులు) చండాల, అశౌచముగల వారిని స్పృశించిననూ, వేడినీటి స్నానము చేయరాదు. చన్నీటి స్నానము చేయవలెను. తెలిసియూ, అనారోగ్యాది నిమిత్తములు లేకుండానూ వేడినీటి స్నానము చేసినచో గోహత్యా పాతకములు కలుగునని స్మృతి వచనము. గోధుమ, పెసర, మినుము, నూనె, నెయ్యి మొదలైన పదార్థములు లేకుండా ఆబ్దికము పెట్టిననూ నిరర్థకమేయగును. కావున ఆవస్తువులను ఆబ్దికము నందు విశేషముగా ఉపయోగించవలెను. తలిదండ్రులకు జీవించి ఉం డగా ఇష్టమైన యోగ్యపదార్థములను శ్రాద్ధముల యందు ప్రయత్న పూర్వక ములగా ఉపయోగించవలెను.

